


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

గురువారం 22 జనవరి 2026

పేజీలు - 08

ఇసుక రీచులపై అధికారులు

## పరవేక్షణ చేయాలి

డిఎల్ఎస్సి సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలని, ఇసుక రీచులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక లభ్యత, నూతన ఇసుక రీచ్‌ల గుర్తింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనాలతో కలసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డిఎల్ఎస్సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. నూతన ఉచిత ఇసుక పాలసీ ప్రకారం ఉచిత ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలనీ, స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక రేట్స్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఆయా రెవెన్యూ డివిజన్ల పరిధిలోని అన్ని ఇసుక రీచులను పరిశీలంచాలని ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ డీసిల్టేషన్ పాయింట్లు, కొత్త ఇసుక రీచుల ప్రతిపాదనలు, గుర్తింపు, సీసీ కెమెరాల పనితీరు మొదలైన అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో త్వరలో అధిక సంఖ్యలో నిర్మాణాలు ప్రారంభం కనున్నాయిని.. భవిష్య అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని 10 ఇసుక స్టాక్ పాయింట్లలో 3,97,840 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. జిల్లాలో కొత్తగా మరేళ్ల మడక, కొండవాండ్ల పల్లె, సంబటూరు, వెంకాయపల్లె లలో నాలుగు ఇసుక రీచులను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే 6 సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా.. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల ..మిగతా 2పేజీలో

## బడిలో ఏలు
# కాంట్రాక్టులో కాలు

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి స్కూలు కంటే కాంట్రాక్టులే ముఖ్యం

ఉన్నతాధికారుల సహకారం

పక్క జిల్లాల్లోనూ అదే కాంట్రాక్టు దందా

అధికారపార్టీ నేతల సబ్ కాంట్రాక్టులతో బినామీ వ్యవహారం

పంచాయతీ రాజ్ అధికారులపై ఒత్తిళ్లు

వర్కులో కెమెరాకు చిక్కిన టీచర్

వదిలేయమంటున్న ఎంఈఓ



9వ తారీకు రోడ్డు పనులను పరిశీస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**బళ్లో ఏలు పెట్టిన వెంటనే వెనుతిరిగి కాంట్రాక్టు వర్కులో కాలు పెట్టే ప్రభుత్వ ఉపాధ్యాయుడి భాగోతం మంగళవారం ఫోటోలతో సహా బట్టబయలైంది. ప్రభుత్వ పాఠశాలలో డ్యూటీ చేయాల్సిన సమయాల్లోనే ఆ ఉపాధ్యాయుడు కాంట్రాక్టు పనులు చేయిస్తుండగా మీడియా కెమెరాకు చిక్కడం కలకలం రేపింది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** బళ్లో ఏలు పెట్టిన వెంటనే వెనుతిరిగి కాంట్రాక్టు వర్కులో కాలు పెట్టే ప్రభుత్వ ఉపాధ్యాయుడి భాగోతం మంగళవారం ఫోటోలతో సహా బట్టబయలైంది. ప్రభుత్వ పాఠశాలలో డ్యూటీ చేయాల్సిన సమయాల్లోనే ఆఉపాధ్యాయుడు కాంట్రాక్టు పనులు చేయిస్తుండగా మీడియా కెమెరాకు చిక్కడం కలకలం రేపింది. జీతం మాత్రం ప్రభుత్వ ఖజానా నుంచి, పని మాత్రం ప్రైవేట్ కాంట్రాక్టుల కోసం అన్నట్టు సాగుతున్న ఈ వ్యవహారం విద్యాశాఖలో తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఆ టీచర్ తరచూ స్కూలకు వెళ్లడం లేదన్న విషయం హెడ్‌మాస్టర్‌కు, ఎంఈఓకు, డీఈఓకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థులు చదువు లేక ఇబ్బంది పడుతున్నా, హాజరు పుస్తకాల్లో మాత్రం అన్నీ సవ్యంగా నడుస్తున్నట్టు చూపిస్తున్నారని సమాచారం. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు బహిరంగంగా కాంట్రాక్టు వర్కులు చేస్తుంటే కూడా విద్యాశాఖ అధికారులు కళ్లుమూసుకోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కెమెరాకు చిక్కినా చర్యలు శూన్యం**

మీడియా కెమెరాకు చిక్కిన తర్వాత అయినా చర్యలు తీసుకుంటారని భావించినా, పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. ఎంఈఓను వివరణ అడిగితే "టీచర్ సారీ చెప్పాడు, వదిలేయండి" అంటూ సమాధానం చెప్పడం అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. సారీ చెప్పితే సరిపోతుందా? ప్రభుత్వ డ్యూటీని తుంగలో తొక్కిన నేరం క్షమించదగ్గదేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది ఒక్క స్కూలు లేదా ఒక్క మండలానికి పరిమితమైన వ్యవహారం కాదన్నది మరో సంచలన విషయం. ఆ టీచర్ పక్క జిల్లాల్లో కూడా కాంట్రాక్టు వర్కులు చేయిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి, ఒకేసారి బహుళ జిల్లాల్లో కాంట్రాక్టుల పర్యవేక్షణ చేయడం సాధ్యమా? లేక దీనికి అధికారుల సహకారం ఉందా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**అధికారపార్టీ నేతల సబ్ కాంట్రాక్టులు**

మరింత తీవ్రమైన అంశం ఏమిటంటే, అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులు తమకు వచ్చిన కాంట్రాక్టులను ఈ టీచర్‌కు బినామీల పేర్లతో సబ్ కాంట్రాక్టులుగా ఇస్తున్నారన్న ఆరోపణలు. దీంతో ఆయనకు అడ్డూ అదుపూ లేకుండా కాంట్రాక్టు వర్కులు సాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ అండ ఉండటంతోనే విద్యాశాఖ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు కూడా తప్పనిసరిగా సహకరించాల్సి వస్తున్న పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పంచాయతీ రాజ్ అధికారులపై ఒత్తిళ్లు**

ఈ కాంట్రాక్టు వర్కుల విషయంలో పంచాయతీ రాజ్ ..మిగతా 2పేజీలో

బంగారు దుకాణాలపై విజిలెన్స్

## మెరుపు దాడులు

పద్మ జ్యువెలర్స్‌లో తనిఖీ చేసిన అధికారులు

కొనుగోలు అమ్మకం బిల్లులను సీజ్ చేసిన అధికారులు






**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని బంగారు దుకాణా లపై విజిలెన్స్ అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహిం చారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులివెందులలోని బంగా రంగళ్ళ వీధిలో ఉన్న పద్మ జువెలర్స్ పై విజిలెన్స్ దాడులు నిర్వహించడం జరిగిందని అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ శాఖ అధికారి మహమ్మద్ గౌస్, కమర్షియల్ టాక్స్ అధికారులు డిసిటిఓ బాబు మోసెస్, గీత వాణి, కాజా హుస్సేన్లు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పద్మ జువెలర్స్ షాప్ లో బిల్లులు లేకుండా బంగారు విక్రయాలు జరుపుతున్నా రని సమాచారం రావడంతో షాపుతోపాటు వారి ఇల్లు కూడా తనిఖీ చేశామన్నారు. జిఎస్టి బిల్లులు లైసెన్స్ బిల్లులతోపాటు కొనుగోలు చేసే బిల్లులు అమ్మకం బిల్లులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పద్మ జువెలర్స్ షాప్ లో బిల్లు లేకుండా బంగారు ..మిగతా 2పేజీలో

మద్యం తాగి వాహనాలు నడిపితే

## జైలుశిక్ష, జరిమానా

మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర హెచ్చరిక



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్.మహేంద్ర ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ తాగిన మత్తులో వాహనం నడపడం చాలా ప్రమాదకరమని,ప్రాణాలకు ముప్పు తెస్తే చట్టపరమైన సమస్యలు తప్పవన్నారు .తాగిన మత్తులో డ్రైవ్ చేయకుండా ఉండటానికి టాక్సీ (క్యాబ్),ఆటో లేదా పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ (బస్సు) ఉపయోగించాలన్నారు.మదనపల్లె డివిజన్ పరిధిలో ఈ సంవత్సరం జనవరి 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 46 మంది మద్యం తాగి డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని గుర్తుచేశారు. అంతే కాకుండా ఇప్పటి వరకు 16 మంది మద్యంతాగి వాహనాలు ..మిగతా 2పేజీలో

## రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ నందు ఈనెల 23వ తేదీ శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టీ. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఈ జాబ్ మేళాలో డోనా ఐటి సొల్యూషన్స్, జోయాలక్కస్ ఇండియా లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్, ఇన్నోవా సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కియా ఇండియా, ఆల్ డిక్సన్ యంగ్ ఇండియా,ఏవి స్మాల్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్యాంక్ మొదలగు అనేక సంస్థలు పాల్గొని తమ కావలసిన ఉద్యోగులను ఎంపిక చేసుకుంటారని, కావున ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు మరిన్ని వివరాల కొరకు స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ దినేష్ 95 816 70585ని సంప్రదించాలన్నారు.

## నాయీ బ్రహ్మణులను నియమించండి

### బిజెపి నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయాల్లో నాయీ బ్రహ్మణులను నియమించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. బుధవారం ఆ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సుభాష్ ని కలిసి సత్కరించారు. అనంతరం దాదాపు వంద కోట్ల ఆస్తులు, ఏటా కోటి రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ గత వైకాపా ప్రభుత్వం సాంకేతిక బూచిగా చెప్తూ వీరిని తొలగించినట్లు తెలిపారు. వివిధ పూజా కార్యక్రమాల్లో భజంత్రీలు తప్పనిసరి ఉండాలి కాబట్టి వీరిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, రవి, శివకృష్ణ, రాము, గణేష్, హరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష, జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

నడిపిన వారి డ్రైవింగ్ లైసెన్సు లు రద్దు చేయమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టరుకి సిఫారసు చేశామని తెలిపారు.మిగిలిన వారిపై కూడా ఇదేవిధంగా వారి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.మొదటిసారి పట్టుబడితే రూ.10 వేల వరకు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష పడవచ్చునని హెచ్చరించారు.రెండవసారి పట్టుబడితే 15 వేల రూపాయల జరిమానా లేదా 1 సంవత్సరం జైలుశిక్ష విధించే అవకాశం ఉందన్నారు.ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవింగుపై ప్రత్యేక నిఘా వుంటుందని,కావున ఎవరూ కూడా మద్యం తాగి వాహనాలు నడుపరాదని హెచ్చరించారు.

## బంగారు దుకాణాలపై విజిలెన్స్ మెరుపు దాడులు

(మొదటి పేజీ తరువాయి)



విక్రయిస్తున్నారు అని దీనికి తోడు అధిక ధరలకు బంగారు విక్రయించడంతోపాటు బిల్లులు లేకుండా బంగారు కొనుగోలు చేస్తున్నట్లు సమాచార రావడంతో పద్మ జువెలర్స్ ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. షాపులో కొనుగోలు చేసిన బిల్లులు విక్రయాలు జరిపిన బిల్లులు సరిగా లేకపోవడంతో వాటిని సీజ్ చేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. పులివెందులలో బంగారు దుకాణాలలో విజిలెన్స్ దాడులు జరుగుతున్నాయని తెలుసుకున్న బంగారు దుకాణదారులు అందరూ బంగారు అంగళ్లు అన్ని మూసివే వేశారు బంగార దుకాణాలపై ఎవరైనా బిల్లు ఇవ్వకుండా బంగారు కొనుగోలు చేసిన విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .

# బళ్లో ఏలు.. కాంట్రాక్టులో కాలు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కూడా కళ్లుమూసుకోవాల్సి వస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, పైస్థాయి ఆదేశాల పేరుతో నిబంధనలను పక్కనపెట్టి పనులు కొనసాగుతున్నాయన్న విమర్శలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగి అయిన ఉపాధ్యాయుడు ఇలా బహిరంగంగా కాంట్రాక్టు దందా చేస్తుంటే చర్యలు తీసుకోలేని వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

**విద్యాశాఖ మంత్రి ఆశయాలకు విరుద్ధం**

విద్యను గౌరవప్రదంగా, నైతిక విలువలతో ముందుకు తీసుకెళ్లాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలకు ఈ ఘటన పూర్తిగా విరుద్ధంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవైపు విలువల గురించి మాట్లాడుతుంటే, మరోవైపు క్షేత్రస్థాయిలో ఇలా బహిరంగంగా నిబంధనల ఉల్లంఘన జరగడం ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**సారీతో సరిపోతుందా?**

ప్రభుత్వ డ్యూటీని వదిలేసి కాంట్రాక్టు వర్కులు చేయడం తీవ్రమైన నేరమని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని విద్యావర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే "సారీ చెప్పితే చాలు" అన్న సందేశం వెళ్లి, మరింత మంది ఇదే దారిలో నడిచే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. పిల్లల చదువుతో చెలగాటమాడే ఇలాంటి వ్యవహారాలపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై నిర్దాక్షిణ్య చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.




20వ తారీకు రోడ్డును పరిశీస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## ఇసుక రీచులపై అధికారులు వరవేక్షణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు. అలాగే ప్రతి స్టాక్ పాయింట్ వద్ద సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలన్నారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని స్టాక్ రీచ్ లను తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ఇసుక పంపిణీ ప్రక్రియ నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సుబ్రమణ్యం, రీజినల్ ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు, భూగర్భ గనుల శాఖ, పిసీబీ శాఖ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రహదారి అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో బుధవారం ప్రొద్దుటూరు పట్టణం లో ట్రాఫిక్ సిఐ రాజ గోపాల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని కోరారు.

## భూమన సుబ్బారెడ్డి మృతికి రెడ్యం సంతాపం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం కూనవారిపల్లెకు చెందిన షుగర్ ఫ్యాక్టరీ మాజీ అకౌంట్స్ ఆఫీసర్ భూమన సుబ్బారెడ్డి అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు లివైయస్సార్సీపీ రాష్ట్ర కార్యాదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఖాజీపేటలోని వారి స్వగృహంలో బుదవారం ఉదయం భూమన సుబ్బారెడ్డి మృతదేహం పై పూలమాల వేసి ప్రగాఢ సానుభూతుని సంతాపాన్ని వ్యక్తపరిచారు.భూమన సుబ్బారెడ్డి సతీమణి భూమన పద్మావతమ్మను పరామర్శించి, ఓదార్చి,ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ మంచిమనిషి, అందరిని ఆప్యాయంగా పలుకరించే భూమన సుబ్బారెడ్డి మరణించడం అత్యంత భాధాకరమని ఆయన ఆవేదన చెందారు. సుబ్బారెడ్డి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నప్పటినుండి తనకు సంబందాలు ఉండేవన్నారు. . భూమన కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడు ధైర్యాన్ని, సైర్యాన్ని, మనోనిబ్బారాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు రావులపల్లె ఎంపిటిసి కనపర్తి సుబ్బారెడ్డి, వైయస?ర్సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ముత్తూరు రమణ, వైఎస?ర్సిపి నేతలు కూనా నాగిరెడ్డి, రెడ్యం రెడ్డయ్య రెడ్డి లు పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

Passport Number: L4111036 Name: TODEM SANTHOSH REDDY Father's Name: TODEM CHINNA VENKATA REDDY Address: 2-4-289, Gayathri Colony, Pulivendula, Kadapa District. Contact Information: Those who find it can inform us on 9392292202

**NAME CHANGE**

GOSULA VENKATA RAMANA REDDY, S/o. GOSULA SUBBA REDDY, my wife GOSULA SARASWATHI, Passport No.AB780399, residing at D.No. 3/180, Ramana Palli, Kadapa, YSR District, A.P and his name has been changed to GOSULA VENKATA RAMANA REDDY (New Name) previously called RAMANA REDDY GOSULA (Old Name).

**పాస్ పోర్టు పోయినది**

వైయస్సార్ జిల్లా , అట్లూరు మండలం, దిన్నెమీదపల్లి, మన్యం వారి పల్లి గ్రామానికి చెందిన చాట్ల యల్లయ్యకు చెందిన **C4303102** నంబరు గల పాస్ పోర్టు పోయినది Date of issue : **15/10/2024**, Date of Expiry : **14/10/2034**, Vijayawada , Old Passport Number N**8637370** Date of issue: **07/04/2016** Kuwait, దొరికినచో కింది అడ్రస్ కు తెలుపగలరు **అడ్రస్:** చాట్ల యల్లయ్య S/O: యల్లయ్య చాట్ల 2/86-B, మన్యం వారి పల్లి, అట్లూరు మండలం, వైయస్సార్ జిల్లా - ఆంధ్ర ప్రదేశ్, 516501, సెల్: 7989734865.

**పాస్ పోర్ట్ పోయినది**

వలిపి ఆంజనేయులు తండ్రి వలిపి వెంకటేశు టీ చాకిబండ గ్రామం మరియు పోస్ట్ చిన్నమండెం మండలం అన్నమయ్య జిల్లా ఏ.పి. వలిపి ఆంజనేయులు అని పేరు గల పాస్ పోర్ట్ నెంబర్ **E4972291** నెంబరు గల పాస్ పోర్ట్ చిన్నమండెం బస్టాండులో చాకిబండ గ్రామమునకు పోవుటకు వేచి ఉండగా చిన్నమండెం బస్టాండులో నా పాస్ పోర్ట్ పోయినది. ఎవరికి అయిన పాస్ పోర్టు దొరికినచో ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. ఫోన్ నెం. 8688639684.

# ఎస్సీ కమిషన్ సభ్యుడికి సన్మానం



సంబేపల్లి మేజర్‌న్యూస్ : రాష్ట్ర SC కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన డా. శ్రీపతి బాబు కు రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పొత్తూరి అశోక చౌదరి శాలువ కప్పి పూలమాలతో ఘన సన్మానం చేశారు. బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ భవన్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి బాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని ఎస్సీ వర్గాల అభివృద్ధికి వారి సేవలు మరింత దోహదపడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గాల ప్రజలు విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఆర్థికంగా స్థిరపడగలరని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీలో చురుకైన యువనేత జునైద్ అక్బరీ

**- టిడిపి నేతలు డ్యాన్స్ రెడ్డి శేఖర్,యర్రబల్లి వెంకటరమణారెడ్డి ప్రశంసలు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో జునైద్ అక్బరీ యువ కెరటమని ఒకటవ వార్డ్ ఇంచార్జి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ డ్యాన్స్ రెడ్డి శేఖర్,టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే తనయుడు,యువనేత జునైద్ అక్బరీ పుట్టినరోజుని పురస్కరించుకొని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి శేఖర్,వెంకటరమణారెడ్డిలు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ ప్రజలకు మంచి చేయాలని తపనతో రాజకీయాల్లోకి జునైద్ అక్బరీ అడుగుపెట్టారన్నారు.తన తండ్రి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి ప్రజాసేవకు పునరంకితమవుతున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన తనయుడు నారా లోకేష్ లాగా ఎమ్మెల్యే జహాకు జునైద్ అక్బరీ పాలనలో చేదోడు వాదోడుగా ఉంటున్నారని ప్రశంసించారు.పార్టీలో యువతకు దిశానిర్దేశం చేస్తూ తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు.నిరంతరం ప్రజాసంక్షేమం మరియు కార్యకర్తల శ్రేయస్సు కోసం పరితపించే జునైద్ అక్బరీ భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# ఎస్ టి యు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పుల్లంపేట: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రం నందు మండల విద్యాధికారి-1జి. చక్రధర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి యు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేసే సంఘమన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం ఆంధ్ర రాష్ట్రంలో మొట్ట మొదటిగా ఏర్పడిన సంఘం ఎస్టీయూ అన్నారు. స్వర్గీయ వీణ విజయరామరాజు ఈ సంఘాన్ని స్థాపించారని తెలిపారు. ఎస్ టి యు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం పోరాడుతూనే విద్యార్థుల విద్యాభివృద్ధికి కూడా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వి. సిద్దయ్య,ఆర్థిక కార్యదర్శి ఎం శివరాం ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ బి. నరేంద్రనాథ్,రాష్ట్ర మహిళా కన్వీనర్ జిపి హైమావతి,జిల్లా నాయకులు హరినాథ్, అశోక్ మండల నాయకులు భాను ప్రకాష్, మధుసూదన్ రెడ్డి, నయీమ్, కృష్ణయ్య, నాగరాజు, జనార్ధన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే వారికి కంటిచూపు ఎంతో ముఖ్యం

**- ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావ్ సూచనలు**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సురక్షిత డ్రైవింగుకి మంచి కంటి చూపు ఎంతో ప్రాముఖ్యతగా నిలుస్తుందని రవాణా శాఖాధికారి అశోక్ ప్రతాప్ రావ్ తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యాసంస్థల బస్సులు,సరుకు రవాణా వాహనాలు,లారీలు,మోటార్ క్యాబ్స్,ఆటో రిక్షాల డ్రైవర్లకు శ్రీవెంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతి వారి సహకారంతో మదనపల్లెలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం,కంటి పరీక్షా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓ డి.అశోక ప్రతాప్ రావ్,ఎంవిఐ దినేష్ చంద్ర,ఎఎంవిఐలు హరి,టి.శివలింగయ్య పాల్గొని రోడ్డు నియమాలను కఠినంగా పాటిస్తూ,సురక్షిత డ్రైవింగ్ పద్ధతుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు,వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో గుడ్ సమారిటన్ చట్టాలు,గోల్డెన్ అవర్ భావన ఎంత కీలకమో వివరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది డ్రైవర్లు,ప్రజలు హాజరై వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత సందేశాన్ని మరింత బలపరిచేందుకు,రోడ్డు భద్రత నినాదాలు,ట్రాఫిక్ అవగాహన సూచనలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.

# అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టరుగా శివనారాయణ శర్మ

**- శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ నిశాంత్ కుమార్**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్గా శివ నారాయణ శర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ముందుగా నూతన సంయుక్త కలెక్టర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.అనంతరం జిల్లా కలెక్టర్,జిల్లా సంయుక్త కలెక్టర్ తో పలు విషయాలు చర్చించారు.అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ఛాంబరులోకి ఆహ్వానం పలకగా నూతన సంయుక్త కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని,అధికారుల సహకారంతో అన్నమయ్య జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని వెల్లడించారు.నూతన సంయుక్త కలెక్టరును మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి,డిఆర? మధుసూదనరావు,కలెక్టరేట్ ఏవో నాగభూషణం,కలెక్టరేట్ సిబ్బంది,వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పలు సిసి రోడ్లు స్వర్ణ గ్రామ కార్యాలయాలు ప్రారంభించిన : నల్లారి



పీలేరు మేజర్ న్యూస్ : తన తండ్రి అమర్నాథ్ రెడ్డి తరం నుండి పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి నల్లారి కుటుంబం కట్టుబడి ఉందని,

పట్టణంలోని పలు సిసి రోడ్లు "స్వర్ణ గ్రామం" శాఖ కార్యాలయాలు ప్రారంభించి పట్టణం, మరియు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించడం, గుంతలు లేని రోడ్లుగా తీర్చిదిద్దాలనేదే తమ ఆశయమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు పట్టణం చేరుకోవడంతో ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, అధికారులు, అనధికారులు, అనుబంధ సంఘాలు,మహిళలు, అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛాలు,మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత వేగంగా ఆన్ లైన్ సేవలు అందించడానికి,గ్రామ సచివాలయం పేరును మార్పు చేస్తూ "స్వర్ణ గ్రామం" శాఖ కార్యాలయాలుగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. స్వర్ణ గ్రామం శాఖ ప్రజలకు దగ్గరగా ఉండేలా చూడటం, పారదర్శకతను పెంచడం, ప్రభుత్వ సేవలలో అవినీతిని తగ్గించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గరగా చేసి అభివృద్ధి లక్ష్యాలను సాధించడం కోసమేనని ఈ మార్పులు గ్రామ పాలనలో కొత్త దశకు నాంది పలుకుతాయని ఆయన అన్నారు. దాంతోపాటు త్రాగునీటి వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తూ స్థానిక మహిళలకు వాటర్ క్యాన్లు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలో త్రాగునీటి సమస్య ఉందని మహిళలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను సూచించారు. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో మౌలిక వసతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. తన తండ్రి నల్లారి అమర్నాథ్ రెడ్డి తరం నుండి అన్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తను, పీలేరు నియోజకవర్గానికి అభివృద్ధి పదంలో నడిపిస్తూ, ప్రజా సమస్యలు, సంక్షేమానికి నిత్యం నల్లారి కుటుంబం కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాల్ని విజయవంతం చేశారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



సంబేపల్లి మేజర్ న్యూస్ : పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని పశు వైద్యాధికారులు లక్ష్మీనారాయణ, రెడ్డి ధ్యాన పేర్కొన్నారు.బుధవారం సంబేపల్లి గ్రామంలోని మాదంవాండ్ల పల్లె, బొగ్గులవారిపల్లె గ్రామాలలోపశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. 40 పశువులకు 15 దూడలకు సామూహిక బాహ్యపరాన్న జీవుల మందు పిచికారి చేశారు. అంతర్ పరాన్న జీవుల బోలాస్ లు తినిపించారు. 10 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 2000 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు.పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈశ్వర్ రెడ్డి, మహాదేవ,తేజ, రాంప్రసన్న, వెంకట ప్రసాద్,,మహర్షి, నాగజ్యోతి,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం ఈవో గురు మోహన్




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్మికుల సమస్యలను పంచాయతీ ఈవో దృష్టికి విలేకరులు తెలపగా ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగినది అంతేకాకుండా పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్నా సత్వరమే సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగినది పంచాయతి ఈవో గురు మోహన్ తెలిపారు.

## తెలుగుభాషకు చంద్రగ్రహణం సిగ్గుచేటు

**జీఓ 85 ని రద్దు చేయాలని డిమాండ్**
**తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పాలనలో తెలుగుభాషకు చంద్రగ్రహణం పట్టడం సిగ్గుచేటని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి మండిపడ్డారు. గత వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేస్తూ జీఓ 85ని జారీ చేసిందన్నారు. అయితే ప్రస్తుత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ జీఓని కొనసాగించడం శోచనీయం అన్నారు. దివంగత ఎన్టీఆర్ తెలుగుభాష, తెలుగుజాతి, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అటువంటి తెలుగు దేశం పాలనలో తెలుగుభాషకు ఈ దుర్గతి రావడం అత్యంత విచారకర మన్నారు. జీఓ 85ని వెంటనే రద్దు చేస్తూ ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్య మాన్ని తప్పనిసరి చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఉన్నత విద్యా ప్రవేశాల్లో, ఉద్యోగాల్లో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, రవీంద్రారెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య డిగ్రీ కళాశాల (అటామనస్) మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట సాహిత్య డిగ్రీ కళాశాల (అటామనస్) మొదటి సెమిస్టర్ ఫలితాలు బుధవారం కళాశాల ఆవరణలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జె రాజేష్ ప్రిన్సిపల్ ఎన్ సంజీవరెడ్డి, డైరెక్టర్ కె సాయి రామిరెడ్డి లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కంట్రోలర్ మాట్లాడుతూ గత డిసెంబర్ 27 నుంచి ఈ నెల 7వరకు పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనం పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తున్నామన్నారు. 69.34 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. బిఎస్సీ కంప్యూటర్ విభాగం నందు తనుశ్రీ 10.0 (జీపిఏ), బిఎస్సీ మ్యాథమెటిక్స్‌లో టి.నందిని 10.0, బికాం కంప్యూటర్‌లో పి చైతన్య శ్రీ 9.60, బిఎస్సీ జువాలజీలో ఎల్ బన్నీ 9.21, బి ఒకేషనల్ ఎంఎల్టీ ఎలా హరీష్ 8.28 జీపిఏ సాధించి మొదటి స్థానాల్లో నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి అభినం దించారు. విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ మొదటి వార్షికోత్సవం

**లోకకళ్యాణం కోసమే శ్రీరామ లక్ష్మణుల కళ్యాణం**



**తొండూరు, మేజర్‌న్యూస్:** తొండూరు మండలంలోని బూచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామలక్ష్మణుల మొదటి వార్షికోత్సవ సందర్భంగా రామాలయంలో గణపతి పూజ తో పాటు అభిషేక కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే సీతారామ ఉత్సవ విగ్రహాలతో కళ్యాణం నిర్వహించడం జరిగింది. గ్రామం లో ప్రతి ఒక్కరు స్వామి చెంతకు చేరి స్వామివారి కళ్యాణం తనివి తీరా చూసి పర్వశించి పోయారు. అలాగే స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అలాగే అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరు వచ్చి సహాయ సహకారాలు అందించడం జరిగింది.

# పశువుల సంతానోత్పత్తి, ఆరోగ్య శిబిరం

### ప్రారంభోత్సవంలో జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాసులు



పెండ్లిమర్రి,, మేజర్‌న్యూస్ : కడప జిల్లా, పెండ్లిమర్రి మండల పరిధిలోని గంగనపల్లి గ్రామంలో 21-01-2026 తేదీన రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ (ఐాణాా) ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల సంతానోత్పత్తి మరియు ఆరోగ్య శిబిరాన్ని జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎన్.ఏ. శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పశు పాలక రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన రైతుల పశువులను సమగ్రంగా పరిశీలించి, గర్భధారణలో జాప్యం, గర్భకోశ సంబంధిత వ్యాధులు, పోషకాహార లోపాలు, సాధారణ ఆరోగ్య సమస్యలపై నిపుణులైన వెటర్నరీ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన పశువులకు ఉచితంగా చికిత్సలు, మందులు అందించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఐాణాా మాట్లాడుతూ, పశువుల లో ఎద లక్షణాలను సమయానికి గుర్తించడం, సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పశువుల ఆరోగ్యం మెరుగు పడితే రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సహాయ సంచాలకులు డా. శ్రీధర్ లింగ రెడ్డి, మాట్లాడుతూ, ప్రభుత్వం లింగ నిర్ధారిత వీర్యాన్ని సబ్సిడీతో అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి జాతి దూడలను పొందవచ్చని సూచించారు. తదుపరి డా. సురేష్ మాట్లాడుతూ, సంవత్సరానికి ఒక దూడ సాధించడమే లక్ష్యంగా రైతులు పశుపోషణ చేయాలని, దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డా. రాంబాబు మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణలో నిరంతర వైద్య పర్యవేక్షణ, సమతుల ఆహారం మరియు పరిశు భ్రత కీలకమని రైతులకు సూచించారు. ఈ సంతానోత్పత్తి మరియు ఆరోగ్య శిబిరంలో పశుసంవర్ధక శాఖకు చెందిన వెటర్నరీ వైద్యులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

**అరటి పంట నష్ట ప్రమాద తీవ్రతను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్తాం**



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని మోట్నూత లపల్లె గ్రామంలో అరటి పంట ప్రమాదంలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, పంట ప్రమాద తీవ్రతను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తామని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మోట్నూతలపల్లి గ్రామంలో అరటి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో 8000 అరటి చెట్లు, డ్రిప్పు పరికరాలు మరియు సబర్బుబుల్ మోటర్ వస్తువులు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం వలన రైతులు రామచంద్రుడు మరియు బీమ్లా నాయకులు ఒక అరటి పంట చేతికి వచ్చిన తర్వాత సుమారు 8 లక్షల రూపాయలు నష్టపోవడం బాధాకరమని అగ్ని ప్రమాద పంట నష్ట తీవ్రతను రాష్ట్ర ఇంచార్జ్ వైయస్ షర్మిల రెడ్డి, తులసి రెడ్డి మరియు విజయ జ్యోతిల దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరపున ఆదుకునే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతాంగం పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోసుకోవాలి

**కానగూడూరు పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామపంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలను గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం లో కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి అధ్వర్యంలో 5పశువులకు గర్భ కోశవ్యాధులకు చికిత్స,31దూడలకు నట్టల నివారణమందులు, 75సాధారణ చికిత్స,307గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వియల్ ఓ భగీరధ , వి ఏ లు లక్ష్మీ కాంత్, అరిఫ్, మహిత, సుప్రజ , హరి జీవ మిత్ర మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి నష్టపరిహారము అందని భాదిత రైతులను ఆదుకోండి

మైదుకూరు మేజర్ న్యూస్:: 2005 ఖరీఫ్ లో ఉల్లి పంట వేసి గిట్టుబాటుధర లేక నష్టపోయిన ఉల్లి రైతుకు హెక్టర్కు 50,000 రూపాయలతో అందజేస్తున్న ప్రభుత్వసహాయం ఇంకా జమకాని, ఉల్లి రైతులను ఉద్యానవన శాఖ అధికారులు విచారణ చేసి అర్హత ఉన్న రైతుల లిస్టును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్లో ఉన్న నష్టపోయిన ఉల్లి రైతులకు సహాయం అందజేసి ఆదుకోవాలని రైతుసేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ఈరోజు మైదుకూరు పట్టణంలో రైతు సేవాసమితి మైదుకూరు పట్టణ, మండల సమితి నాయకత్వంతో కలిసి మండల ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ గారికి బాధిత రైతులతో కలిసి సమస్యపై వివరించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షులు కానగూడూరు రామ్మోహన్, సమితి మైదుకూరు మండల కార్యదర్శి పాములేటి నరసింహ, సమితి మైదుకూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు చొక్కం సంజీవ రాయుడు, బాధిత రైతులు అందే పెద్ద కొండయ్య గారి సుబ్బరాయుడు, కోటయ్య గారి గురుమోహన్, రైతులు దాసరెడ్డిగారి సుబ్బరాయుడు, ఎల్లంపల్లి సుబ్బారెడ్డి, సైమన్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కస్తూరి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని చిట్వేలి పట్టణం కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ ఇటీవల స్వర్గస్తులైనందున వారి స్వగృహం నందు జరిగిన దశదిన ఖర్మక్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు . ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడు తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మాచినేని విశ్వేశ్వర నాయుడు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల సుబ్బరాయుడు (లారీ), బాలు రామాంజులు నాయుడు, రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న, విశ్రాంతి కస్టమ్స్ అధికారి కనకాద్రి, దళిత నాయకులు అద్భుత కుమార్, శేషయ్య, సుబ్బారావు, యువ నాయకులు కస్తూరి శివ, మరియు వివిధ రాజకీయ పార్టీ నేతలు బంధువులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ముద్దనూరు రామచంద్ర రాజు పాటు 60 కుటుంబలు టీడీపీలో చేరిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరులో టీడీపీకి బలం.. ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో పసుపు తీర్థం పుచ్చుకున్న పలువురు నేతలు ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీగా టీడీపీలో చేరికలు ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో చియ్యవరం పంచాయతీ కే.ఆర్. కండ్రిగ గ్రామానికి చెందిన ఎక్స్ సర్పంచ్ ముద్దనూరు రామచంద్ర రాజు పాటు 60 కుటుంబలు భారీగా టీడీపీ లో చేరిన నాయకులు. ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరింది. ప్రజా విశ్వాసాన్ని పునాదిగా చేసుకుని అభివృద్ధి, సంక్షేమం, ప్రజాపాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీలోకి పలువురు ప్రముఖ నాయకులు వైసిపి నుండి టిడిపి పార్టీ లోని అధికారికంగా చేరారు. లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డీ సశక్త నాయకత్వంలో, కోడూరు మండలం చియ్యవరం పంచాయతీ కే.ఆర్. కండ్రిగ గ్రామానికి చెందిన ఎక్స్ సర్పంచ్ ముద్దనూరు రామచంద్ర రాజుతో పాటు ముద్దనూరు నరసింహారాజు, హేమాద్రి చంద్రశేఖర్ రాజు, పామదుష్టి భాస్కర్ రాజు, ముప్పాల చెంచు రామరాజు, పద్మరాజు గంగరాజు, కీర్తిపాటి వెంకటరమణ రాజు, పామదుష్టి విజయ వర్మ రాజు మరియు 60 కుటంబలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే గంగరాజు వెంకటేశ్వరరాజు, నంబూరి శ్రీనివాసరాజు, ఎన్?ఎస్?ఆర్ రాజు, గోవర్ధన్ నాయుడు, సుబ్బ రాఘవ నాయుడు, వెంకట సుబ్బరాజు కూడా పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేసేది కూటమి ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజాపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని అన్నారు. గ్రామాల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీపై ఉంచుతున్న విశ్వాసమే ఈ చేరికలకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల తరఫున నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో లియువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని, నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా ఈ చేరికలు కీలకంగా మారనున్నాయని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా షెహజార్ హోమ్ 22వ వార్షికోత్సవం,జాతీయ సమ్మేళనం

### - ఏపి నుండి హాజరైన ధనలక్ష్మి,డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ - ప్రత్యేకంగా ఆకట్టుకున్న సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో హరిద్వార్ నగరంలో సురేష్ పాల్గే,అల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ అధ్యక్షులు మహరాజ్ కృష్ణ రెయినాల ఆధ్వర్యంలో షెహజార్ హోమ్ 22వ వార్షికోత్సవం,జాతీయ సమ్మేళనం 2026 జనవరి 20, 21వ తేదీలలో ఘనంగా జరుపుకున్నారు.భారత దేశంలోని అన్నిరాష్ట్రాల నుండి ప్రతినిధులు హజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ నుండి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,స్టేట్ సెక్రటరీ జనరల్ రామచంద్ర రావు,ఆలిండియా జాయింట్ సెక్రటరీ వీరారావులు హజరయ్యారు.ఇందులో ముఖ్యంగా ఎం.కె.రెయినా మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమము కోసం జాతీయ సమావేశంలో భారతదేశంలో ఆరోగ్యకరమైన వృద్ధాప్యం – సవాళ్లు అవకాశాలు మరియు మన సామూహిక బాధ్యత గురించి సమగ్రంగా వివరించారు.సురేష్ పాల్గే భారతదేశము నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులకు చక్కటి వసతి,విందు భోజనం ఏర్పాటు చేశారు.వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ సురేఖ దంగ్ వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ జాతీయ సభనుద్దేశించి మాట్లాడుతూ భగవత్ గీతను ఆంగ్ల పద్యరూపంలో చక్కగా వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి మాట్లాడుతూ ఏపీలో వయోవృద్ధులకు ప్రతినెల నాలుగు వేలు రూపాయలు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.ఇది దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అధికంగా చెల్లిస్తున్నారని చెప్పారు.కాగా ఆంధ్రప్రదేశ్ నుండి మహిళా డెలిగేట్స్ కొండురు ధనలక్ష్మి,కె.లక్ష్మిలు హజరయ్యారు.సాంస్కృతిక కార్య క్రమాలు రాహుర్ అరోరా,డాక్టర్ సిన్హా ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగాయి.అదే విధంగా డాన్స్ ప్రోగ్రాంలో ధనలక్ష్మి,డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణలు పాల్గొన్నారు.హరిద్వార్ నగరంలో వాతానణం రాత్రి 5 డిగ్రీలకు,పగలు 10 డిగ్రీలకు పడిపోయిన సందర్భంలో షెహజార్ హోమ్ 22వ వార్షికోత్సవం విజయ వంతంగా కొనసాగింది.

## 37 రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం. డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు




పీలేరు మేజర్ న్యూస్ : 37వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవ కార్యక్రమంలో భాగంగా, పీలేరు మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్ శ్రీమతి టి. విజయ కుమారి ఆధ్వర్యంలో పీలేరు ఎం.వి.ఐ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చురుకైన సహకారంతో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. డ్రైవర్లకు సరైన దృష్టి శక్తి ఉండటం ద్వారా సురక్షిత డ్రైవింగ్ సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించి, పలువురు డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, చట్టపరమైన అవగాహన అంశాలపై వారు విలువైన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో డ్రైవర్లు, ప్రజలు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.జి.ఓ అధ్యక్షురాలు డా. పి.వి. లక్ష్మి, ఆర్.టి.సి మేనేజర్ మొహమ్మద్ రోషన్, ఎం.ఎఫ్ హరినాథ్ రెడ్డి, పీలేరు ట్రాఫిక?స్?ఐ రహీం, ఆనంద్ ఐ క్లినిక్ అధినేత ఆనంద్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగ బాలాజీ, లయన్స్ క్లబ్ సభ్యులు శశిధర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, అలాగే న్యాయ సలహాదారు డా. రాయల సుధాకర్, బిస్మిల్లా ఆటో యూనియన్ లీడర్ రాష్ట్ర అధ్యక్షుడు బోదేషావల్లి పాల్గొన్నారు .

## ఉత్తమ సేవలతోనే గుర్తింపు

### జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం వెల్లడి



సంబేపల్లి మేజర్ న్యూస్ : ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ రాయచోటిలోని డైట్ నందు సీనియర్ లెక్చరర్ గా బదిలీపై వెళ్లిన ఓబుల్ రెడ్డికి బుధవారం ఏర్పాటుచేసిన వీడ్కోల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబుల్ రెడ్డి జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా అంకితభావంతో బోధనలుచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. జిల్లా సైన్స్ అధికారిగా విశేషమైన సేవలందించి సైన్స్ అండ్ టెక్నాలజీ నందు అన్నమయ్య జిల్లాను రాష్ట్రములో అగ్రస్థానంలో నిలిపారన్నారు. ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ మాట్లాడుతూ ఓబుల్ రెడ్డి విద్యార్థుల, తల్లిదండ్రుల అభిమానాన్ని పొందిన ఆదర్శ ఉపాధ్యాయుడన్నారు. ఈయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2023లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు. దాదాపు 29 సంవత్సరాలు సంబేపల్లి మండలానికి ఉపాధ్యాయుడిగా గొప్ప సేవలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కొండూరు శ్రీనివాసరాజు, మండల విద్యాశాఖ అధికారులు రమాదేవి, పిడి అమరనాథరెడ్డి, శ్రీనివాసులు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంబే పల్లి మండల శాఖ అధ్యక్షులు గౌనిపల్లి రెడ్డన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొనబైలుకి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని ధర్నా




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె నుండి మాలేపాడు మీదుగా దొనబైలుకు వెళ్లే బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి నుండి మాలేపాడు,దొనబైలుకు రోజుకు ఆరు సర్వీసులు నడుస్తూ ఆర్టీసీకి మంచి ఆదాయాన్ని రాబడుతున్న బస్సును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మదనపల్లి రెండవ డిపో మేనేజర్ నిలిపి వేయడాన్ని ఖండించారు. కృష్ణాపురం, దొనబైలు, కత్తివారిపల్లి, మాలేపాడు,దేవలంపల్లి,టేకులపాలెం,సంధిరెడ్డిపల్లి,కృష్ణాపురం మొదలైన గ్రామాల నుండి ప్రజలు,రైతులు,విద్యార్థులు ప్రతిరోజు పట్టణానికి వచ్చి వెళ్లడానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ బస్సు సర్వీసును అర్ధాంతరంగా నిలిపివేయడం దుర్మార్గమన్నారు.బస్సులో ఎవరో ఒక ఆకతాయి టపాసులు పేల్చాడన్న కారణంగా బస్సు నిలిపివేయడమే,కాకుండా టపాసులు పేల్చిన వారిని పట్టుకొస్తే బస్సు నడుపుతానంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్న రెండవ డిపో మేనేజరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిజంగా టపాసులు పేల్చి ఉంటే ఎందుకని ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.కేవలం ప్రజల పట్ల అక్కసు కారణంగానే బస్సు సర్వీసును నిలిపివేశారని,డిపో మేనేజర్ నిర్లక్ష్యం కారణంగా గత నాలుగు నెలలుగా ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ఏపీఎస?ర్టీసీ మదనపల్లె రెండవ డిపో మేనేజరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం డిఆర్వో మధుసూదన్ రావు కు వినతిపత్రం అందచేశారు.వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు,శివ,సీఐటీయూ నాయకులు హరిశర్మ,ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - పరిసరాల్లో శుభ్రత ఆరోగ్యానికి మంచిది
## - మలేరియా అధికారి సిద్దయ్య



వేంపల్లె మేజర్‌న్యూస్ : ప్రస్తుత సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాళ్లపల్లి పిహెచ్‌సిని సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మలేరియా, డెంగ్యూ కేసుల వివరాలపై సిబ్బందితో ఆరాతీసారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి వ్యాధి లక్షణాలపై రక్తపుతలు సేకరించాలని, అనంతరం ల్యాబ్ కీ అందజేయాని సూచించారు. మలేరియా నిర్ధారణ అయితే ఆ గ్రామంలో ఫీవర్ సర్వే చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమల నివారణకు పరిసరాల్లో శుభ్రత పాటించాలని, శుభ్రత ఆరోగ్యానికి మంచిదన్నారు.

# మహిళలపై జరిగే నేరాలపై అవగాహన




ముద్దనూరు మేజర్ న్యూస్: మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి, వారిపై ఎలాంటి నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముద్దనూరు సిఐ నరేష్ బాబు తెలిపారు. ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. చట్టాలపై అవగాహనను కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నూతన సంవత్సర క్యాలెండర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చే ఆవిష్కరణ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పోరుమామిళ్ల సిఐ కె.హేమ సుందర్ రావు మరియు ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం డివైఎఫ్? జిల్లా కమిటీ వారు ప్రతి సంవత్సరం దేశ నాయకుల ఫోటోలతో కూడిన కేలండర్ ముద్రించినందుకు వారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రతి కుటుంబంలో సంతోషాలతో విరజల్లాలని కోరుకుంటున్నామని, యువతను చైతన్యపరిచే విధంగా డివైఎఫ్? క్యాలెండర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని వారు తెలిపారు.డివైఎఫ్? కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ జిల్లాలో యువజన సమస్యలు పరిష్కారం కోసం డివైఎఫ్? యువజన సంఘం ముందుండి పోరాడుతుందని, యువతను ఆలోచింపచేసే విధంగా ప్రతి ఏడాది డివైఎఫ్? స్వాతంత్ర్య సమరయోధుల గొప్పవాళ్ళ చిత్రాలతో ముద్రించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్? నాయకులు ఎస్. ప్రవీణ్ పోరుమామిళ్ల మండల కన్వీనర్ సుందరయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్ ల నిర్మాణం పనులు మొదలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాదిమంది పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. అయితే పబ్లిక్ టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు దువ్వూరు పట్టణంలో ఆరు లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం పనులు శరవేగంగా మొదలయ్యాయి. మండల కేంద్రమైనదువ్వూరులో గత 20 సంవత్సరాల నుంచి పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రజలు మరి ముంఖ్యంగా మహిళలు ఇబ్బంది పడుతున్నారని టిడిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆరు లక్షల రూపాయలతో నిధులు మంజూరుచేయించారు. వీటి పనులు బుధవారము పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు మొదలుపెట్టారు.మొదలు పెట్టడంతో మండలంలోని ప్రజలు దశాబ్దాల కల నెరవేరింది అంటూ ప్రజలు ఆశాభావంవ్యక్తం చేశారు. పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శెట్టినాగరాజు యాదవ్, మాచనపల్లె నాగరాజు పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామాలలో రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి

## - తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : భూ రీసర్వే చేసిన గ్రామాలలో రైతులు పాసు పుస్తకాల కోసం ప్రతి ఒక్కరూ ఈకేవైసి చేయించుకోవాలని మండల తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారము మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలోతహసీల్దార్ సంజీవరెడ్డి సచివాలయం నందు రైతులతో ఈ కేవైసీ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు రీ సర్వే జరిగిన గ్రామాలలోని రైతులు ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే పాస్ పుస్తకములు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. రైతులు అందరూ ప్రతి ఒక్కరూ మీ గ్రామంలోని సచివాలయం వద్దకు వెళ్లి ఈకేవైసీ చెయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూరీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా , వీఆర్వో శోభారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చెన్నూరులో స్పెల్ బీ క్విజ్ పోటీలు -- జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక



చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండలం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం స్పెల్ బీ క్విజ్ కాంపిటీషన్స్?ను మండల విద్యాశాఖ అధికారి సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ క్విజ్ పోటీలకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన రెండో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా స్థాయి పోటీలకు ప్రాథమిక తరగతులు రెండో నుంచి ఐదో తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థులను,అలాగే ప్రాథమికోన్నత మరియు ఉన్నత స్థాయి తరగతులు ఆరవ నుంచి తొమ్మిదో తరగతి వరకు ఒక్కో విద్యార్థిని ఎంపిక చేసినట్లు ఎంఈఓ సునీత తెలిపారు.ఎంపికైన విద్యార్థులు కడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జయనగర్ కాలనీలో నిర్వహించనున్న జిల్లా స్థాయి స్పెల్ బీ క్విజ్ పోటీలకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు రాఘవేంద్ర, ఏలేశ్వరావు, విశ్వేశ్వరరాజు, విజయానంద,గంగన్న, శ్రీనివాసులు,సునీల్,శర్వాణి, లక్ష్మీదేవి,సుబ్బలక్ష్మి, సీఆర్ఐఎంటీలు గురయ్య, రవిచంద్రతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. హైస్కూల్ స్థాయి ఎంపికైన విద్యార్థులు లెవెల్ -- II డి.వర్షిత -- జెడ్?పీహెచ్?ఎస్ చినమచుపల్లి (6వ తరగతి) పి.నిత్య శ్రీ -- జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాల,చెన్నూరు (7వ తరగతి)బి.కార్తిక్ -- జెడ్‌పీహెచ్ఎస్ రామనపల్లి (8వ తరగతి) లెవెల్ -- III డి.జస్వంత్ అశ్విన్ -- జెడ్‌పీహెచ్ఎస్ చినమచుపల్లి (9వ తరగతి) ప్రాథమిక స్థాయి (లెవెల్ -- II) విజేతలు, లెవెల్--II విభాగంలో ఎంపీపీ ఎస్ చెన్నూరు,రామనపల్లి,కొండపేట, 5వ వార్డు,ఉర్దూ 7వ వార్డు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు.

విజేతల వివరాలు: పి.అఖిల్ కుమార్ (ఎంపీపీ ఎస్ ఎస్.డబ్ల్యూ చెన్నూరు -- 2వ తరగతి),భువనేశ్వరి (ఎంపీపీ ఎస్ రామనపల్లి --2వ తరగతి), కె.జి.విష్ణు ప్రియ (ఎంపీపీ ఎస్ కొండపేట తెలుగు -- 2వ తరగతి), జి.నాని (ఎంపీపీ ఎస్ 5వ వార్డు చెన్నూరు-- 3వ తరగతి), ఎన్. రెహాన్,ఫాతిమా (ఎంపీపీ ఎస్ ఉర్దూ 7వ వార్డు --3వ తరగతి), ఏ.రామ దేశిత,సి.గాయత్రి (ఎంపీపీ ఎస్ రామనపల్లి -- 4వ తరగతి),కె.సంతోష్ (ఎంపీపీ ఎస్ కొండపేట తెలుగు -- 4వ తరగతి), కె. చంద్రలేఖ (ఎంపీపీ ఎస్ 5వ వార్డు చెన్నూరు -- 5వ తరగతి), సి.కాసిం వల్లి,సి.పి.రిషి గణేష్ (ఎంపీపీ ఎస్ రామనపల్లి -- 5వ తరగతి).ఈ సందర్భంగా ఎంఈఓ సునీత మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, నిర్వాహకులను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# పోలీస్ కళా జాగృతి బృందం నాటక ప్రదర్శన

## మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు... ఎస్సై నాగ తులసి ప్రసాద్



వై.వి.యు.... పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మత్తు పదార్థాలు జీవితాలను చిత్తు చేయడంతో పాటు కుటుంబాలను అధోగతి పాలు చేస్తాయని పెండ్లిమర్రి ఎస్.ఐ నాగ తులసి ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం యోగివేమన విశ్వవిద్యాలయంలో "పోలీస్ కళా–జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ బృందం మత్తు పదార్థాల నాటిక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి ఎస్.ఐ నాగ తులసి ప్రసాద్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని దుర్గుణాలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన వారు గురయ్యే శిక్షలు గురించి తెలిపారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే ఈగల్ టీమ్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత, శక్తి–యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి, సమాజానికి మీవంతు ఉపయోగపడాలని హితవు పలికారు. నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం గుణశేఖర్ లు విద్యార్థులతో "యువత మేలుకో–మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు– జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం– భవిష్యత్తును కాపాడుకుందాం" అని నినాదాలు చేయించారు. "పోలీసు కళా–జాగృతి బృందం" నాటకశీతో పాటూ పాటలతో చేసిన నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో కళా బృంద సభ్యులు ఎస్.ఐ సుబ్రహ్మణ్యం, సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, కరుణాకర్, శక్తి–యాప్ టీం రాజారెడ్డి, షాలిని, ధనా, దాదాస్ డి–అడిక్షన్ టీం రామ్మోహన్, రంగస్వామి, విశ్వవిద్యాలయ తెలుగు ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే గుంటి వెంకటేశ్వర ప్రసాద్‌కు నివాళులర్పించిన వైసిపి నాయకులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : కోడూరు మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ కర్మ క్రియల కార్యక్రమానికి కుమారుడు వేద వ్యాస్ ఆహ్వానం మేరకు హాజరై ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, కోడూరు పట్టణ వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రంగనాయకులపేట వైసిపి ఇన్చార్జి యనమల రత్నయ్య, పగడాలపల్లి వైసిపి ఇన్చార్జి బొంపల్లి నాగరాజా, వైసీపీ బీసీ కార్యదర్శి పెనుగొండ సుబ్బరాయుడు మొదలగువారు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించిన వైయస్సార్సీపి అధికార ప్రతినిధి శ్యామల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు వైసిపి పార్టీ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవనిర్మాణం, సామాజిక భద్రత, అవినీతి నిర్మూలన, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి వెలుగులోనికి తెచ్చి పాటకులకు అందిస్తున్నది పత్రికలు మాత్రమే అని వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనే కాక దేశస్థాయిలో ఈ పత్రికలే లేకుండా ఉంటే రాజకీయ నాయకులతోపాటు ఇతరులు ఎప్పుడు అమ్మేసే వారని, విషయాలన్నీ వెలుగులోకి తెస్తున్నది పత్రికలు మాత్రమేనని ప్రత్యేకించి నేటి దినపత్రిక సూర్య బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తున్నది నేటి సూర్య పత్రిక మాత్రమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు కిషోర్ రెడ్డి ,హరికృష్ణ రెడ్డి, చెవ్వు శ్రీనివాసరెడ్డి, నూక మహేష్ కుమార్ రెడ్డి ,భరత్ కుమార్ రెడ్డి ,రామకృష్ణయ్య, రఫీ ,నందా బాల, రఘు, ప్రసాద్ రెడ్డి, రమణ, సిద్దయ్య ఆర్ వి రమణ, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎస్ టి యు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పుల్లంపేట,మేజర్ న్యూస్; రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రం నందు మండల విద్యాధికారి-1జి. చక్రధర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి యు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేసే సంఘమన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం ఆంధ్ర రాష్ట్రంలో మొట్ట మొదటిగా ఏర్పడిన సంఘం ఎస్టీయూ అన్నారు. స్వర్గీయ వీణ విజయరామరాజు ఈ సంఘాన్ని స్థాపించారని తెలిపారు. ఎస్ టి యు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల కోసం పోరాడుతూనే విద్యార్థుల విద్యాభివృద్ధికి కూడా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బుదారపు నరేంద్రనాథ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ జిపి హైమావతి,జిల్లా నాయకులు హరినాథ్, అశోక్మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వి. సిద్దయ్య,ఆర్థిక కార్యదర్శి ఎం శివరాం ప్రసాద్, మండల నాయకులు భాను ప్రకాష్, మధుసూదన్ రెడ్డి, నయీమ్, కృష్ణయ్య, నాగరాజు, జనార్ధన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన : జిల్లా ఉద్యానాధికారి జి.సతీష్



సిద్ధవటం మేజర్ న్యూస్ : జిల్లా ఉద్యానాధికారి జి.సతీష్ బుధవారం సిద్ధవటంలోని జ్యోతి, వంతాటిపల్లి గ్రామాలలోని ఉద్యాన పంటలైన ఆయిల్ పామ్,మామిడి,కర్బుజ తదితర పంటలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భనలో భాగంగా సిద్ధవటం మండలంలోని రైతు సోదరులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన కల్పిస్తూ ఒక హెక్టారుకు 71,000 రూపాయలు రాయితీ అందిస్తున్నామని తెలియజేశారు. ఆసక్తి కలిగిన రైతు సోదరులు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రైతు సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది. అలాగే మామిడి పూత దశలో ఉన్నందున తగిన సస్యరక్షణ చర్యలు పాటించి తేనే మంచు పురుగు, తామర పురుగు మరియు తెగుళ్లను సమర్ధవంతంగా అరికట్టినట్లయితే మంచి దిగుబడి పొందవచ్చని తెలియజేయడమైనది. తేనే మంచు పురుగుకు పూమొగ్గ దశలో క్లోరిపైరిపాస్ 50 జుజ ఏ 2 మి.లీ/లీ నీటికి లేదా మోనోక్రోటోపాస్ ఏ1.6 మి.లీ /లీ నీటికి మరియు మాంకోజెబ్ ఏ 2 గ్రా/లీ నీటికి మరియు వేపనూనె 1500 పిపిఎం ఏ 2 మి.లీ/లీ నీటికి పిచికారి చేయాలి.మామిడిలో పువ్వు మొగ్గలు తొందరగా మరియు ఒకేసారి రావడానికి 13 :0 :45 (మల్టీకే) 10 గ్రాములు లీటరు నీటికి మరియు ఆర్కా మాంగో స్పెషల్ ఐదు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కర్బుజ పంటను కూడా పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సహాయకులు, ప్రేమ్ సందీప్,హసీనా, శివ కుమార్ మరియు రియా ఆగ్రోస్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు హరీష్,ఖీ.ా ధర్మసేన రెడ్డి మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## మిట్స్ యూనివర్సిటీతో రాంపెక్స్ టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు చెన్నైకి చెందిన రాంపెక్స్ టెక్నాలజీస్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ పేర్కొన్నారు.విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవి మరియు రాంపెక్స్ టెక్నాలజీస్ డైరెక్టర్ కె.ఎస్.ప్రశాంత్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ఒప్పందము ద్వారా ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు,అకడమిక్ ప్రాజెక్ట్‌లు,ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్?లలో అవకాశాలను అందించడం,విద్యా మరియు వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు.ప్రస్తుత అధునాతన టెక్నాలజీపై విద్యార్థులకు దినదినాభివృద్ధినే తెలియజేయడం మరియు అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై హ్యాండ్స్ - ఆన్ సెషన్?ను నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్రప్రకాష్ గుప్తా,ఇండస్ట్రీ రిలేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎం.బాలాజీ,ప్లేస్‌మెంట్ కో - ఆర్డినేటర్ ఆర్.సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు 30 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేటాయింపులు అవసరం

**- అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ విజ్ఞప్తి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీఎస్పీడిసిఎల్,నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ ప్రాజెక్టు పనులకు సంబంధించిన అన్నిరకాల పెండింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు.బుధవారం తిరుపతిలోని ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి ఛాంబరులో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఎపిఎస్పిడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటితో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి విద్యుత్,సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై ఏపీఎస్పీడిసిఎల్ సర్కిల్ పరిధిలోని ప్రాంతీయ జిల్లాల కలెక్టర్లు,సంబందిత ఎస?లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లె కలెక్టరేట్ నుండి హాజరై జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు పనులపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు.మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు అనంతరం గతంలో అన్నమయ్య జిల్లాకు కేటాయించబడిన 19 మెగావాట్ల విద్యుత్ ప్రస్తుతం కడప జిల్లాకు మార్చబడినందున మదనపల్లి కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాకు కనీసం 30 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి భూమిని గుర్తించి నివేదికలు పంపాలని సూచించారు.సీఎస్ విసి ముగిసిన ఆనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కుసుం పురోగతి,పీఎం సూర్య ఘర్ పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు,సూచనల మేరకు 2026 డిసెంబర్ నాటికి పిఎం కుసుమ్ పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్న ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ (ఎఫ్.ఎల్.ఎస్)కు సంబంధించి భూసేకరణ ప్రక్రియ,ఫీడర్ల ఏర్పాటు తదితర పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఏపీఎస్పీడిసిఎల్ అధికారి సోమశేఖర్,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## టమోటా రైతుల శ్రేయస్సుకు ప్రత్యేక కార్యాచరణ

**- త్వరలో అందుబాటులోకి 15 కిలోల క్రేట్లు**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ వెల్లడి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : టమోటా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలవడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ సిద్దంగా వుంటుందని ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ తెలిపారు.మదనపల్లె టమోటా మార్కెట్లో బుధవారం ఏఎంసీ చైర్మన్ ఆద్వర్యంలో డైరెక్టర్లు మండిల వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులకు లాభం చేకూర్చే దిశగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పనిచేస్తుందని స్పష్టం చేస్తూ పలు అంశలపై చర్చించి వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ జంగాల శివరామ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా టమోటా రైతాంగానికి మేలు చేకురే విధంగా 15 కిలోల క్రేట్లు వినియోగంపై అవగాహన కల్పించారు.?మార్కెట్లోని మండి యజమానులు అందరూ ప్రస్తుతం వినియోగిస్తున్న 30 కిలోల క్రేట్లు తొలగించి 15 కిలోల క్రేట్లు వాడాలని తెలియజేశారు.మార్కెట్లో రైతులు,కార్మికుల కోసం నూతనంగా మరో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.?అదేవిధంగా మదనపల్లె టమోటా మార్కెట్లో అదనంగా మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.మార్కెట్ కమిటీ ద్వారానే నిర్మించి,ఇతరులకు నిర్వహణ భాధ్యతలు అప్పగించడం లేదా పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలా అనే దిశగా ఆలోచన చేయడం జరుగుతోందన్నారు.అదేవిధంగా మార్కెట్ ఆద్వర్యంలో రైతులు,టమోటా మార్కెట్ కార్మికుల కోసం తక్కువ ధరలకే ఆహారం అందించే విధంగా క్యాంటిన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.?మార్కెట్ క్యాంటిన్ ఏర్పాటు చెస్తే మరింత మందికి తక్కువ ధరలకే ఆహారం అందించవచ్చునని వివరించారు.మార్కెట్లో ఎసి గోడౌన్ నిరుపయోగంగా ఉందని,దానిని అరటి,ఆపిల్,దానిమ్మ,ఇతర సరుకు నిల్వలు చేసే మండిల వారికి లీజుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఎఎంసి వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజనేయులు,డైరెక్టర్లు డ్యాన్స్ రెడ్డి శేఖర్,సుబ్రహ్మణ్యం రెడ్డి,చల్లా నరసింహులు డైరెక్టర్లు, పాల్గొన్నారు.

## ఆడబిడ్డల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

### విద్యాసంస్థల వద్ద డ్రోన్ల నిఘా నేత్రం ఏర్పాటు

### అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లాలో చదువుకునే ఆడబిడ్డల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని,వారి జోలికొచ్చే ఆకతాయిల ఆటకట్టిస్తామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.విద్యాసంస్థల పరిసరాల్లో ఈవ్ టీజింగ్?ను పూర్తిగా అరికట్టేందుకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘాను ముమ్మరం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలలు,కళాశాలల వద్ద పోలీసులు డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించుతున్నారు.ప్రధాన కూడళ్లతో పాటు మారుమూల ప్రాంతాల్లోని విద్యాసంస్థలపై కూడా ఈ డ్రోన్ల నిఘా ఉంటుంది.మహిళా భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న శక్తి టీమ్స్ ఇకపై క్షేత్రస్థాయిలో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలను అరికడతాయి.విద్యాసంస్థల వద్ద అనుమానాస్పదంగా తిరిగినా,బైకులతో విన్యాసాలు చేస్తూ వేధింపులకు పాల్పడినా,డ్రోన్ విజువల్స్ ఆధారంగా వారిని గుర్తించి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు.ఈ సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు ఎటువంటి భయం లేకుండా,ఆత్మవిశ్వాసంతో విద్యాసంస్థలకు వెళ్లేలా సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యతన్నారు.టెక్నాలజీని ఉపయోగించి వేధింపులకు తావులేకుండా చేస్తున్నామని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.విద్యార్థినులు గానీ, తల్లిదండ్రులు గానీ ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలన్నారు.మీ వివరాలను గోప్యంగా ఉంచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కరాటే క్రీడాకారులకు బెల్ట్స్, సర్టిఫికెట్స్ ను ఎంఈఓలచే అందజేత



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమా మిళ్ల తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 28వ తేదీ జరిగిన బెల్ట్ గ్రేడ్‌టెస్ట్‌లో ఉత్తీర్ణులైన క్రీడాకారులకు సర్టిఫికెట్స్, బెల్ట్స్ ను బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పోరు మామిళ్ల మరియు కాశినాయన మండల విద్యాధికారులు వెంకటయ్య, షఫీల చేత అందజేయడం జరిగిందని మాస్టర్ నాయబ్ రసూల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్‌లు నరసింహ, ఉస్మాన్, గురు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండల పరిధిలోని రామాయపల్లె గ్రామ సమీపంలో గల యస్.టి కాలనీలోని నిరుపేదలకు బుధవారం వివేకా నంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, గౌరవ సలహాదారులు చాగలకొండు గురుమూర్తి లు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదివించే పిల్లలకు తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె. మద్దిరెడ్డి, కె. కిరణ్ కుమార్, చంద్ర శేఖర్ ఆచారి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## రైతు కష్టాన్ని వృథా పోనివ్వం

### పులివెందులలో దగ్ధమైన అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బీటెక్ రవి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని మోట్నూతలపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన అరటి తోటలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ,వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆయన దగ్ధమైన పంటను, కాలిపోయిన వ్యవసాయ పరికరాలను స్వయంగా చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ చేతికి అందే దశలో ఉన్న అరటి పంట అగ్నికి ఆహుతి కావడం అత్యంత బాధాకరమన్నారు. కేవలం పంట మాత్రమే కాకుండా, లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న డ్రిప్ పరికరాలు, బోర్ మోటర్లు పూర్తిగా కాలిపోవడంతో రైతు కోలుకోలేని దెబ్బ తిన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టాన్ని వృథా పోనివ్వమని ఆయన హామీ ఇచ్చారు. ?అగ్నిప్రమాద నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని సంబంధిత ఉద్యానవన మరియు రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. బాధిత రైతులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు దృష్టికి మరియు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఆపదలో ఉన్న ప్రతి రైతును ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పులివెందుల మండల సింగిల్ విండో అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పుష్పనాథ రెడ్డి,పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి,గంగాధర్ యాదవ్,ప్రసాద్ యాదవ్,జయకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీపై అనుమానాలు

### రాజకీయ జోక్యం లేకుండా న్యాయం చేయాలి: డివైఎఫ్ఐ డిమాండ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని డివైఎఫ? జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, జనవరి 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల కోసం నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. కడప జిల్లా సర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో మొత్తం 35 పోస్టులకు గాను సుమారు 3,500 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అయితే, ఈ నియామక ప్రక్రియలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ అభ్యర్థులకు అధికారిక గుర్తింపుతో కూడిన అక్నాలెడ్జ్‌మెంట్ రసీదు ఇవ్వలేదని, కేవలం క్రమ సంఖ్యతో కూడిన పేపర్ మాత్రమే అందించారని విమర్శించారు. అలాగే నియామక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు చేసిన అభ్యర్థుల జాబితా వంటి సమాచారం ఇప్పటివరకు అధికారిక వెబ్‌సైట్లలో వెల్లడించలేదని తెలిపారు. పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం జరుగుతోందన్న ప్రచారం కూడా విస్తృతంగా సాగుతోందని పేర్కొన్న ఆయన, దీనివల్ల నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు.



కాబట్టి అప్లై చేసిన అభ్యర్థుల పేర్లు, వారి దరఖాస్తు వివరాలను వెంటనే అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచి, నియామక ప్రక్రియపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం జరిగేలా సంబంధిత కార్యాలయాలు అధికారిక ప్రకటన విడుదల చేసి నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని డివైఎఫ్ఐ కోరుతోందని శివకుమార్ తెలిపారు. లేనిపక్షంలో నియామకాల్లో అవకతవకలు జరిగితే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు పెద్దన్న పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టు పనులపై దృష్టి సారించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్పీడిసిఎల్, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన అన్నిరకాల పెండింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి ఛాంబర్ లో.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పవర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్.. ఎపిఎస్పిడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తో కలిసి.. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి విద్యుత్, సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై ఏపీఎస్పీడిసిఎల్ సర్కిల్ పరిధిలోని ప్రాంతీయ జిల్లాల కలెక్టర్లు, సంబందిత ఎస? లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యి.. జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు. సీఎస్ విసి ముగిసిన ఆనంతరం.. జిల్లా కలెక్టర్ డం శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి-సూర్య ఘర్ వినియోగదారుల క్యాపెక్స్ మోడల్స్ పురోగతి, పనుల పురోగతి - నష్ట తగ్గింపు పురోగతి, ఈ-డ్రైవ్ పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు, సూచనల మేరకు.. 2026 డిసెంబర్ నాటికి పిఎం కుసుమ్ పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్న వ్యవసాయ పంప్ సెట్ల ఇష్టలేషన్ పూర్తి కావాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ (ఎఫ్.ఎల్.ఎస్.) కు సంబంధించి రానున్న ఆరు నెలల్లో భూసేకరణ ప్రక్రియ, ఫీడర్ల ఏర్పాటు తదితర పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఎంఎస్ జీఎంబీవై యూఎల్ ఏ మోడల్ నిర్మాణ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని ఆరు



ప్రాంతాలలో సుమారు రూ.2,622 కోట్ల పెట్టుబడితో.. 437 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యంతో వివిధ డెవలపర్స్ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఏవైనా భూసేకరణ పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ జిల్లా ఎస్.ఈ. రమణ, నెడ్ క్యాప్ జిల్లా కో ఆర్డినేటర్ ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎడాల ప్రసాద్‌కు శ్రద్ధాంజలి ఘటించిన తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక బలిజ వీధికి చెందిన ఎడాల సుబ్బారావు కుమారుడు ప్రసాద్(23) గుండెపోటుకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి ప్రసాద్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రసాద్ ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, వేమయ్య, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వినయ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన



సంబేపల్లి మేజర్ న్యూస్ : మట్టి నమూనాల సేకరణ భూసార పరీక్షలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని భూసార పరీక్ష అధికారి రామాంజనేయ చారి, ఏటీఎం ఎటిఎం వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం సంబేపల్లిలోని ఆదర్శ పాఠశాలలో మట్టి నమూనా సేకరణ పరీక్షలపై 8,9 తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి నాణ్యత పై ఆధారపడి ఉంటుందని సరైన పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించడం ద్వారా పంటలకు తగిన మోతాదులో సరైన మందులుఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా పంటల ఉత్పాదకత పెరుగుతుందని రైతులకు లాభం చేకూరుతుందన్నారు. విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ పద్ధతి పరీక్ష కేంద్రానికి పంపే విధానంపై డెమో రూపంలో చూపించారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికే ఉచిత పశు వైద్య శిబిరాలు

**-సహాయ పశు సంచాలకులు వెంకట ముని నాయుడు**



కలికిరి మేజర్ న్యూస్: పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికే గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పశు సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట ముని నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని గుట్టపాళ్యం పంచాయతీ కి చెందిన కె బరినే పల్లి, వాడవాండ్లపల్లిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 పశువులకు 200 గొర్రెలకు 40 దూడలకు నట్టల నివారణ, సుమారు 40 పశువులకు గర్భకోస వ్యాధుల చికిత్సలు, 20 పశువులకు సాధారణ వ్యాధుల చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా రైతులకు ఏడాది కి ఒక దూడ మరియు పశు పోషణ పైన పునరుత్పత్తి పైన పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా జగన్ మోహన్ రెడ్డి పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు, పాలెం, డా గిరినాథ్ రెడ్డి, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు, మహల్, ఆనంద, జె వి ఓ, గుట్టపాలెం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి చెట్లకు మందుల పిచికారి మొదలుపెట్టిన రైతన్నలు

### ఈ ఏడాది మామిడి సాగు రైతుకు లాభం చేకూర్చేనా




చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల వ్యాప్తంగా ఒకవైపు 30 నుంచి 40 సంవత్సరాల మామిడి చెట్లను తొలగించి వెలిపంటలు వేసుకునేందుకు మామిడి సాగు చేసే రైతు మొదలుపెట్టారు. ఇన్ని సంవత్సరాలు మామిడి చెట్టును సాగు చేసి ఫలితం అందక ప్రతి ఏడాది ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలు ఈఏడాది అన్న ఫలితాన్ని ఇచ్చి ఆదుకుంటుందని ప్రకృతిని నమ్ముకున్న ప్రకృతి ప్రసాదించే ఫలాన్ని పొందేందుకు రైతులు ఎదురుచూసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ నెలలో మామిడి పూత కోసం పిచికారి చేయాల్సిన అవసరం ఉన్న గత ఏడాదిలో కురిసిన వర్షా ప్రభావం వలన మంచు ఎక్కువగా కురవడంతో ఆలస్యంగా మామిడి చెట్లకు మందుల పిచికారి చేసే పరిస్థితి వచ్చింది. జనవరి నెలలో ఉదయం 10 గంటల వరకు పొగ మంచు ఉండడం ద్వారా మామిడి పూత కోసం పలు రకాల మందులను పిచికారి చేసేందుకు కొందరు రైతులు సంపర్గణ జరిగే సమయాన్ని చూసి మందులు పిచికారి చేస్తున్నారు. మామిడి పూతకు సంపర్గణ జరిగే సమయం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ యొక్క దీనికి సంబంధించిన తేనెటీగలు సంపర్గణ జరిగే సమయమని ఆ సమయాన్ని బట్టి మందులు పిచికారి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ఒక వైపు సూచిస్తున్నారు. మామిడి పంట విషయానికొస్తే రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాష్ట్రంలోనే గుర్తింపు ఉన్న మామిడి సాగుకు గత ఆరు సంవత్సరాల నుండి మామిడి రైతు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని రైతులే అంటున్నారు. వర్షాలు పడిన తర్వాత మామిడి చెట్లల్లో దుక్కులు దున్ని ఎరువులు వేసి పోషకాలు అందించిన మామిడి చెట్టు నుండి అధికంగా ఫలితం అందడం లేదని రైతులు వాపోతున్నారు. అప్పులు చేసి మరి మామిడి చెట్లు సాగు చేయలేక కొందరు రైతులు కాసే చెట్టును కోతకు విక్రయిస్తున్నారు. నియోజకవర్గంలో ఇలాగే కొనసాగితే మామిడికి ఉన్న ప్రాధాన్యత కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆ ప్రాంతంలోని రైతులంటున్నారు. ఇక మామిడి చెట్లకు పిచికారి చేసే మందులు విషయానికొస్తే రకరకాల కంపెనీలకు సంబంధించిన పురుగుమందులు వాడడం వలన ప్రయోజనం ఉందా అనుకుంటే అది కూడా శూన్యమని మామిడి సాగు చేసే రైతులంటున్నారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులు మక్కువ చూపిన పురుగుమందు వాడనది ఎలాంటి ఫలితం దక్కేది లేదని వాతావరణంలో ఉన్న తేడా కనపడడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రకృతి సహకరిస్తే తప్ప మామిడి ఫలితం అందుతుందని లేకపోతే గత ఆరు సంవత్సరాల నుండి పడుతున్న పరిస్థితి ఇప్పుడు కూడా ఉంటుందని మామిడి సాగు చేసే రైతులు అంటున్నారు. మరి చూడాలి ఇంత కష్టపడి రైతన్నలు పిచికారి చేస్తున్న ఈ ఏడాది ఆ పురుగు మందుల వలన బంగారు ఈగ ప్రభావం తగ్గుతుందా? పేను పురుగు తగ్గుముఖం పడుతుందా చెట్టుకు బంక కారణం తగ్గుతుందా మామిడికాయ పింద దశకు వచ్చేటప్పటికి ఆ పిందకు మంగు పట్టకుండా నాణ్యంగా ఫలాన్ని అందిస్తుందా ఇన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే వారే లేక మామిడి సాగు చేసే రైతు చెప్పిన ప్రతి వారి మాట విని మందులు పిచికారి చేసుకునే పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా దిగుబడికి గిట్టుబాటు ధర ప్రభుత్వం నిర్ణయించి మామిడి రైతును ఆదుకోకపోతే ఉన్న మామిడి చెట్లను కూడా తొలగించాల్సి వచ్చిన పరిస్థితి నివసికవర్గంలో ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని రైతులంటున్నారు. ముందుగానే ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు దళారీ వ్యవస్థను వ్యాపారులను దృష్టిలో పెట్టుకుని మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా రైతులకు సహకరించాలని ప్రభుత్వాన్ని ఉన్నత స్థాయి అధికారులను మండలంలోని మామిడి సాగు చేసే రైతులు వేడుకుంటున్నారు.

## సియం చంద్రబాబు నాయుడు గారికి ఏపీఎండీసిలో జరుగుతున్న అవినీతి పట్టదా



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉన్న మంగంపేట, బరైటీస్ మిల్లుల, యజమానులు చేస్తున్న న్యాయ పోరాటానికి, సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిహెచ్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మిల్లులు సంక్షోభంలో ఉన్నాయని, వాటికి రాయితీలు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి, పెద్ద పెద్ద ఎక్స్పోర్ట్ మిల్లులకు, బెరైటీస్ కు ప్రపంచ మార్కెట్ లో అత్యధిక డిమాండ్ ఉంటే, కాసులకు కక్కుర్తి పడి ఒక పెద్ద బెరైటీస్ పారిశ్రామిక వేత్తకు అప్పనంగా ఏపీఎండీసీ ఖనిజాన్ని దోచి పెట్టాలని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, ఐఏఎస్ అధికారులు కుమ్మక్కయి బేరైటీస్ ఖనిజాన్ని 60 లక్షల టన్నుల టెండర్ అని చెప్పి కేవలం ఒక కంపెనీ మాత్రమే అర్హత సాధించేవిధంగా చేసి రేటు పెంచవలసినది పోయి ఒక టన్ను ధర 1680 రూపాయలు ఉన్న రేటును 1180 రూపాయలకు రేటు ను సుమారు 500 రూపాయలు, తక్కువకు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరుగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందో అర్థం కావట్లేదని అన్నారు, ఇలా రేటు తగ్గించిన కారణంగా చిన్న మిల్లులకు మాత్రం 1680 రూపాయలు రేటు పెట్టారు, అంటే దీని అర్థం బిజినెస్ లో ఒక్క కంపెనీ మాత్రమే ఉండాలని, మామూళ్లకు కక్కుర్తి పడి చిన్న చిన్న పరిశ్రమలు మూత పడేలా వారికి ఒక రేటు వీరికి ఒక రేటు ఇవ్వడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. 170 మిల్లులలో వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, అవి మూతపడితే, కార్మికుల రోడ్డున పడతారని, ఆందోళన వ్యక్తం చేశారు. గత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, ఏపీఎండిసి ఆధారితంగా ఉన్న పరిశ్రమలకు 296 జీవో ప్రకారం, 40 శాతం స్థానిక మిల్లులకు, 60 శాతం ఎక్స్పోర్ట్ జీవో ఉండేది అన్నారు. దీన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఇప్పటికే ఎక్స్పోర్ట్ కంపెనీలకు, సి అండ్ డి, గ్రేడ్ బరైటీస్ 60 లక్షలు టన్నులు, ధర తగ్గించి, సేస్విక్ గ్రావిటీ పెంచి, ఏపీ ఎండిసీ యాజమాన్యం అమ్ముకున్నదన్నారు. సబ్సిడీ ఇచ్చి చిన్న మిల్లులను ఆదుకోవాల్సింది పోయి, 500 రూపాయలు ధర పెంచి ఇవ్వడం చాలా దుర్మార్గం అన్యాయం అన్నారు. 40% ఫిక్స్ క్వాంటిటీ సరుకు మీల్లులకు సరఫరా చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికీ బేరైటీస్ ధర ప్రపంచ మార్కెట్ ప్రకారం నిర్ణయించి ధర పెంచి అందరికీ సమానంగా రేట్ ఉండేవిధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఏపీఎండీసీ సంస్థ ను లాభాల బాటలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, బేరైటీస్ మిల్లు యజమానులు,వీటిలో పనిచేస్తున్న కార్మికులు, అక్రమ టెండర్ విధానానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి, గురువారం నుండి, ఏపీఎండిసీ, సంస్థ లో ట్రాన్స్పోర్ట్ రవాణా బందుకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.వారు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు కనుక తక్షణం, ప్రభుత్వం, మైనింగ్ మినిస్టర్, ఏపీఎండిసీ ఎండి,గారు మిల్లు ఓనర్లతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, విజ్ఞప్తి చేశారు.

## భారతదేశ ప్రజలు సుఖంగా ఉండాలని చన్మా రాంజీ, పాదయాత్ర



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని బోళ సేవా శంకర్ సమితి కార్యాలయము నందు బుధవారం మందల నాగేంద్ర కాలినడగన భారతదేశంలోని పుణ్యక్షేత్రాలు సందర్శిస్తున్న రంజి, గోత్ర తోషర్?కు చెందిన చమ్నా రాంజీ , అతని భార్య 12 జ్యోతిర్లింగాలను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కరోనా సమయములో ప్రజలను రక్షించాలని భగవంతుని ప్రార్థించామని అందుకే ఈ తీర్థయాత్ర ప్రారంభించామని తెలిపారు.అక్టోబర్ 21, 2022, శుక్రవారం, విక్రమ్ సంవత్ 2081న గుజరాత్?లోని బనస్కాంత జిల్లాలోని థరాడ్ తహసీల్?లోని ఖోర్డా గ్రామంలోని చార్ ధామ్ చార్ ధామ్ తీర్థయాత్ర హనుమంతుని పాదాలను ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. అక్కడి నుంచి సుధామాత ధామ్, కలంద్రి, బ్రహ్మ ధామ్, పుష్కర్, ఉత్తరప్రదేశ్, గోవర్ధన్ హిల్, గోకుల్, మధుర, బృందావనం, బర్సానా, ప్రయాగ్?రాజ్, వారణాసి, కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగం, అయోధ్య, గోరఖ్?పూర్, హరిద్వార్, రిషికేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరాఖండ్, బద్రినాథ్, గ్యోత్రీనాథ్, గ్యోత్రీనాథ్, గ్యోత్రీనాథ్, కొండలను సందర్శించామని తెలిపారు. అక్కడి నుంచి నారాయణ అవతార మహా దర్శనం, శ్రీ శైలం మల్లికార్జున జ్యోతిర్లింగ దర్శనం, తిరుమల, తిరుపతి బాలాజీ దర్శనం, కోసం బయలుదేరామన్నారు ఇక్కడ గ్రామ గ్రామాన ప్రజలు మంగళహారతి పడుతున్నారని కొని ఆడారు.

## పెనుజూరు అనసూయమ్మ నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు





**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని ఘంటమస్తాన్ వీధి కి చెందిన పెనుజూరు అనసూయమ్మ (93 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు నరసింహులు, కోడలు భారతి, మనవళ్లు వికాస్ కుమార్, వినోద్ కుమార్, భార్గవ్, మనవరాళ్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తో కలిసి మృతురాలి ఇంటివద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన వయసు పరిమితం లేకుండా నేత్రదానం చేసేందుకు 9966509364 కి సంప్రదించ వలసినదిగా ఆయన కోరారు. ఒక మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యం నేత్రదానం ఒక్కటే కావున ప్రతిఒక్కరు నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## ఆటో బోల్తా -ఐదు మందికి తీవ్ర గాయాలు



పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ : పెద్ద తిప్ప సముద్రం మండలం పోతుపేట గ్రామం వద్ద ఆటో బోల్తాపడి ఐదుగురికి తీవ్ర గాయాలకు గురయ్యారు. బుధవారం పీటీఎం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్ద తిప్ప సముద్రం మండలంలోని పోతుపేటకు చెందిన నారాయణమ్మ (65) సదుం సమీపంలో ఉండే బంధువుల ఇంటికి ఆటోలో బంధువుల చావుకు రాత్రి వెళ్లారు. ఈ కుటుంబంలో వీళ్ళ బావ ఒక్కడే కొడుకు తిరిగి బుధవారం ఉదయం స్వగ్రామంకు ఆటోలో వస్తుండగా పీటీఎం మండలం పోటుపేట వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఐదుగురు తీవ్రంగా గాయ పడ్డారు. నారాయణమ్మ,, గంగులమ్మ, వెంకట్రాయప్ప, గూటం గంగులమ్మ, రవణమ్మ కు తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే చికిత్స నిమిత్తం 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## 27,న వై.వీ.యూ, సాఫ్ట్ బాల్ జట్టు ఎంపికలు

**వై. వి. యు.. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం సాఫ్ట్ బాల్ స్త్రీ, పురుషుల జట్ల ఎంపికల కోసం డైరెక్ట్ సెలక్షన్ ట్రయల్స్ వేమన క్రీడా ప్రాంగణంలో జనవరి 27 ,వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు విశ్వ విద్యాలయ క్రీడా బోర్డు సెక్రటరీ డా. కె. రామ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సెలక్షన్ ట్రయల్ లో పాల్గొన దలచిన క్రీడాకారులు విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థలో చదువుతూ ఉండాలన్నారు. క్రీడాకారుల వయోపరిమితి 17 సం.ల నుంచి 25 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఎంపిక లకు హాజరయ్యే క్రీడాకారులు వెంట అవసరమైన అర్హతా పత్రాలను తీసుకు రావలన్నారు. వివరాలకు 6281689398 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## మేకల,గొర్రెల దాణా తొట్టి (మేతపాత్ర)తయారీలో .. శభాష్ సుబ్బరాయుడు..!

మైదుకూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ వాతావరణం, సాంకేతికంగా అభివృద్ధి చెందని ప్రాంతం, తల్లిదండ్రులు నిరక్షరాశులు, వ్యవసాయదారులు, మధ్యతరగతి కుటుంబం, ఉన్నత చదువు లభ్యసించలేదు, యువ రక్తం, ఉత్సాహం, మెండైన ఆత్మవిశ్వాసం, పోరుమామిళ్ల నుంచి పొట్ట చేతుపట్టుకొని వచ్చిన వలసదారుడు.... వెరసి ఆయనే వైఎస?ర్ కడప జిల్లాలోని మైదుకూరు పట్టణానికి చెందిన 50 ఏళ్ల తిమ్మిశెట్టి సుబ్బరాయుడు. సుబ్బరాయుడు 30 సంవత్సరాల కిందట మైదుకూరు కు వచ్చి గాలి మిషన్ నడుపుతున్నాడు. సమాజం మనకు ఏమి ఇచ్చిందనేది కాకుండా మనం సమాజానికి ఏమి ఇచ్చా మంటూనే ప్రభుత్వంపై ఉద్యోగం కోసం ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకున్నాడు. వచ్చిన కాస్త సంపాదనతోనే ఇద్దరు పిల్లలకు ఉన్నత విద్యలు చెప్పించారు. తనకు తెలిసిన విద్యతోనే సమాజానికి ,రైతులకు ఏదో ఒక విధంగా ఉపయోగపడాలనే తలంపుతో మేకల, గొర్రెలకు ఆహారం(దాణా) కోసం వినియోగించే ట్రె(తొట్టి) తయారుచేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా 9 అడుగుల పొడవు, రెండు అడుగులు వెడల్పు, రెండున్నర అడుగుల ఎత్తు, మూడు అరలతో తయారు చేస్తూ మైదుకూరు నియోజకవర్గంలో తను మాత్రమే ఏకైక తయారిదారుడుగా ఎదిగారు. ఇనుప చువ్వలు, ప్లాస్టిక్ వాడి అందమైన గొర్రెల, మేకల దాణా తొట్టి తయారు చేస్తున్నారు. ఈ తొట్టెలు మేకల,గొర్రెల ఆరోగ్యానికి, సరైన పోషణకు చాలా అవసరం. వీటిని గాలి, వెలుతురు వచ్చేలా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. శుభ్రమైన తొట్టెలతో వ్యాధులు ప్రబలకుండా చూడొచ్చు. దాణా కింద పడకుండా, వృధా కాకపోవడంతో వ్యర్థాలను తగ్గించవచ్చు. ప్రతి మేకకు, గొర్రెకు సమానంగా సులభంగా దాణా



అందించవచ్చు. నిలబడి తినటానికి వీలుగా ఈ తొట్టెలుఉపయోగపడతాయి. వీటిని నేలపై ఉంచడం వల్లఎక్కువజంతువులకు అనుకూలంగాఉంటుంది. ఈ తొట్టెలలో జొన్నలు, నానబెట్టిన మొక్కజొన్నలు, గడ్డి, విటమిన్,కాల్షియం సప్లిమెంట్లు కలిపి దాణాగా మేకలకు,గొర్రెలకు ఇవ్వాలి. షెడ్ లో మధ్యలో లేదా గోడకు ఆనించి ఉంచాలి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే తను రైతులకు నాలుగు వేల అయిదు వందల రూపాయలకు అందిస్తున్నారు. కొన్నిచోట్ల ఇవి 5వేల నుంచి 20 వేల వరకు ఉన్నాయి. ఒక ట్రె(తొట్టి) తయారు చేయటానికి తనకు రెండు గంటలు సమయం పడుతుంది. ఒకరోజులో ఐదు తొట్టెలు తయారు చేస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు. నిరంతర శ్రమతో ముప్పది దినాలు కష్టపడడం చూసిన వ్యక్తులు ఔవురా అనక మానరు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలి

### ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** జాతీయ రోడ్డు ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పులివెందుల పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ రెవెన్యూ వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర రాజు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రత వారోత్సవాలలో భాగంగా జనవరి 1 నుంచి ఫిబ్రవరి వరకు వివిధ రూపాలలో రోడ్డు భద్రతా ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా పులివెందులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ఒక ఏడాదిలోని రోడ్డు ప్రమాదాలు పట్ల సుమారు 350 మంది మరణించడం జరిగింది అన్నారు రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు వాహనాదారులు అతివేగంగా వెళ్లిన హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన మద్యం సేవించి వాహనాలు నడిపిన సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల్లో ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాలు తగ్గించడంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు



ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చున్నారు ద్విచక్ర వాహనాలు కార్లు దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు వాహనాలకు సంబంధించిన రికార్డులు కూడా తమ వద్ద పొందుపరచుకోవాలన్నారు సీఐలు సీతారామరెడ్డి రమణ హాజీ వలి ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ రావు తిరుపాల్ నాయక్ ఎస?లు తిమోతి ఆర్ అండ్ బి ఈ మాధవి డి ఈ శ్రీధర్ రెడ్డి వేణుగోపాల్ గణేష్ రెడ్డి పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## రన్ ఫర్ స్వదేశీ కార్యక్రమం ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభించిన కందుల విద్యా సంస్థల అధినేత







చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : విశ్వకవి స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, దేశీయ ఆర్థిక స్వావలంబనపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనవరి 12 నుంచి 23 వరకు నిర్వహించనున్న "రన్ ఫర్ స్వదేశీ కార్యక్రమానికి మంగళవారం ఘనంగా ఆరంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి జెండా ఊపి పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేఎస్?ఆర్?ఎం నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నాగార్జున మహిళా కళాశాల నుంచి ప్రారంభమై రాజీవ్ పార్క్, ఎర్రముక్కపల్లి, సంధ్యా సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు సింగారెడ్డి కీర్తిచంద్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో యువతలో దేశభక్తిని, జాతీయ గర్వాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక తత్వాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. మానవాళికి స్ఫూర్తినిచ్చే ఉద్యమంగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన కందుల విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి స్వామి వివేకానందుడు దూరదృష్టి గల తత్త్వవేత్తగా, ఆధునిక భారతీయ ఆలోచనల రూపకర్తగా పేర్కొన్నారు. నేటి రన్ ఫర్ స్వదేశీ కార్యక్రమం ద్వారా యువతకు స్వదేశీ భావన, ఆత్మనిర్భర్ భారత శాశ్వత విలువలు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, టీంవర్క్ ప్రాముఖ్యతపై అవగాహన కలుగుతుందని అన్నారు. స్వామి వివేకానంద బోధనల ద్వారా జాతి ఐక్యతను పెంపొందించి సమాజ భాగస్వామ్యాన్ని బలపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్?ఎస్?ఎస్ ప్రాంత కార్యిణి సభ్యులు శ్రీ యుగంధర్ జీ మాట్లాడుతూ, స్వామి వివేకానంద స్ఫూర్తిని ప్రతి భారతీయునికి చేరవేయడమే లక్ష్యమని, ఆయన గొప్ప దూరదృష్టి గల జాతీయవాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ యూత్ ప్రెసిడెంట్ సింగారెడ్డి కీర్తిచంద్ రెడ్డి, యుగంధర్ జీ, ఆర్?ఎస్?ఎస్ విభాగం ప్రతినిధులు, కందుల విద్యా సంస్థల ఎన్?ఎస్?ఎస్ విభాగం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు మృతి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని వడ్డిపల్లికి చెందిన చౌడప్ప కుమారుడు శివశంకర్(42) బుధవారం సాయంత్రం తంబళ్లపల్లి మార్గంలోని అడవిచెరువు క్రాస్ వద్ద ఉండే వ్యవసాయ పొలం వద్దకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఓ గుర్తు తెలియని కారు వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. స్థానికులు 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఘటనపై ములకలచెరువు ఎస్సై ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## రీ సర్వే భూముల సమస్యల పరిష్కారానికి కృషి : తాహశీల్దార్ శ్రీనివాసులు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో పేరుకుపోయిన రీ సర్వే భూముల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు తాశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో భూముల రీ సర్వే కారణంగా సుమారు 500 ఖాతాలలో జాయింట్ ఎల్ పి ఎం తోబాటు పలు రకాల సమస్యలు సమస్యలు పరిష్కారానికి మా రెవెన్యూ అధికారులు,సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇరు వర్గాల రైతుల సమక్షంలో పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే 139 ఖాతాల్లోని రీ సర్వే భూముల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి పక్కాగా పాస్ బుక్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహించి భవిష్యత్తులో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడటానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. భూముల రీ సర్వేలో సమస్యల పరిష్కారానికి జిల్లా, డివిజన్ స్థాయి ఉన్నతాధికారులు సహకరిస్తున్నారని రైతులు సైతం సమన్వయం పాటించి పరిష్కారానికి కలసి రావాలి సూచించారు.

## ఉచిత పశు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్; రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 19 నుండి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారనీ ఈ ఆరోగ్య కేంద్రాలను పశువులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు తెలియజేశారు. బుధవారం కొల్లవారి పల్లి గ్రామపంచాయతీ నందు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడమైనది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య రైతులను ఉద్దేశించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ముఖ్యంగా పశు బీమా, లింగ నిర్ధారిత వీర్య నాలికలు యొక్క ప్రాముఖ్యతను మరియు ఉపాధి హామీ నందు ఉచిత గడ్డి పెంపకాన్ని రైతులకు తెలియజేసి ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అత్తిరాల పశు వైద్యశాల డాక్టర్ వేదవతి మరియు పశు వైద్య సిబ్బంది కౌసర్ భాను, వెంకటసుబ్బయ్య రాజ్ కుమార్ ఎల్లమ్మ రాజ్ కుమార్ ఈ పశువైద్య శిబిరాలలో పశు వైద్య చికిత్సలు, పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్స, గొర్రెలు మరియు మేకలకు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, మరియు పాడి రైతులకు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ మహేష్ , ఉప సర్పంచ్ నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు సురేంద్ర,.నాగేశ్వర్ నాయుడు,క్ రామకృష్ణ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వామివారు ముత్యపు పందిరి పై మాడవీధులలో ఊరేగింపు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ టిటిడి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సర్వభూపాలుడు ఉదయం ముత్యపు పందిరి వాహనం, సాయంత్రం సింహవాహనంపై ఊరేగారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి ప్రత్యేక పూజలు, అర్చనలు, ధూప దీప నైవేద్యాలు అనంతరం ముత్యపు పందిరిపై స్వామివారిని మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తనల మధ్య ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పలు రకాల పుష్పాలతో అలంకరించిన సింహ వాహనంపై స్వామివారు విహరించారు. తదుపరి పంచామృతం, చందనం పసుపులతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిటిడి అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి బృందం తో పాటు ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నగేష్, మురళి స్వామివారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నుచర్ల వాసుదేవ శర్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ముక్కా వరలక్ష్మి



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులువారిపల్లి మండలం వైకోట గ్రామానికి చెందిన గుండాల కోన నీలకంఠ స్వామి దేవస్థానం పురోహితుడు ఓబులువారిపల్లి మండల ఎండోమెంట్ కమ్యూనిర్, వై కోట గ్రామ పూజారి నుచర్ల వాసుదేవ శర్మ మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ , కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డీ సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్,ఎస్పీలను కలిసిన జనసేన నాయకులు

### - హాజరైన ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్

మదనపల్లె,మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్‌లకు అన్నమయ్య జిల్లాలో ఆయా నియోజకవర్గాలు,మండలాల లో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు టిడిపి,బిజెపి వారితో సమానంగా సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలని కోరడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,జనసేన పార్టీ పిఎసి సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,జనసేన పార్టీ పీలేరు నియోజకవర్గ ఇన్?ఛార్జ్? బెజవాడ దినేష్,తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోతుల సాయినాథ్,పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిన్న రాయల్,మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన అన్నమయ్య జిల్లాలో జనసేన పార్టీకి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





## కాంగ్రెస్ ఆరోపణలు నమ్మశక్యం కాదు : బీజేపీ నేతల మండిపాటు



పులివెందుల మేజర్ న్యూస్ :- పులివెందుల బిజెపి నాయకులు కేతిరెడ్డి, తిరుపాల్రెడ్డి మాట్లాడుతూ విబి రామ్ జి పథకంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమని ఆయన అన్నారు.ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు పనిగట్టుకుని కొన్ని ప్రాంతాలకు వెళ్లి ఉపాధి కూలీలను ప్రత్యక్షంగా కలవకుండా, కొంతమంది మహిళలతో మాత్రమే చర్చిస్తున్నట్లు ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త గ్రామీణ అభివృద్ధి చట్టమే విబి రామ్ జి పథకమని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు సంవత్సరానికి 125 రోజుల వేతన ఉపాధి హామీ లభిస్తోందని, 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంతో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి భద్రత, సమగ్ర గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తాము కొన్ని ప్రాంతాల్లో ఉపాధి పనులను పరిశీలించామని, విబి రామ్ జి పథకం తమ జీవితాల్లో వెలుగులు నింపుతోందని కూలీలు తెలిపినట్లు వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్?లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు నిలువ నీడ కూడా ఇవ్వబోరని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా విబి రామ్ జి పథకంపై విమర్శలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, తరుణ్, మంజుల శివ పాల్గొన్నారు.

## దిగువపల్లిలో అరటి తోటలను పరిశీలించిన ఎంపీ అవినాష్ రెడ్డి



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి అరటి తోటలను పరిశీలించారు. 'క్యా డిల్లా' అరటి మొక్కలు ఎక్కువ దిగుబడి ఇస్తాయని తెలుసుకుని రైతులు ఒక్కో మొక్కను రూ.20.50 చొప్పున కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే, తొమ్మిది నెలలు గడిచినా సుమారు 50 శాతం మొక్కలు గెలలు వేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని మొక్కలు 5--6 హస్తాల వరకు గెలలు వేసినప్పటికీ, మిగిలిన మొక్కలు ఇంకా ఫలధారణకు రాకపోవడంతో ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి విషయం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత కంపెనీ ప్రతినిధులతో ఫోన్ ద్వారా మాట్లాడగా, పది రోజుల్లో కంపెనీ ఎంప్లాయ్ ని పంపించి తోటలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులు మాట్లాడుతూ, అరటి పంట సంవత్సర కాలం పంట కావడంతో ఇప్పటివరకు పెట్టుబడి మాత్రమే పెరిగిందని, దిగుబడి రాకపోవడంతో అప్పులు, ఎరువుల ఖర్చులు, కుటుంబ వ్యయాలు ఎలా తీర్చుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇలాంటి పరిస్థితుల వల్ల రైతులు వలసలు వెళ్లడం లేదా ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వం అరటి మొక్కలను సబ్సిడీ రూపంలో అందిస్తే మంచిదని కోరారు. నష్టపోయిన రైతులు: కేతిరెడ్డి రోశవరెడ్డి -- 2000 మొక్కలు, కేతిరెడ్డి రామనాథరెడ్డి -- 3000 మొక్కలు, ఎం. ఓబుల్ రెడ్డి -- 2100 మొక్కలు, జి. కాటమ రెడ్డి -- 4000 మొక్కలు, కే. చంద్రమోహన్ రెడ్డి -- 2200 మొక్కలు, కే. ప్రతాప్ రెడ్డి -- 4500 మొక్కలు. తీసుకున్నట్టు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస?ర్సిపి మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మురారి చింతల బాబా హుస్సేన్, గంగాధర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, దిగువపల్లి పుల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.47వేలు మోసపోయిన ఆటో డ్రైవర్



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడుకు చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ అనే యువకుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు.. రూ.2లక్షలు లోన్ ఇస్తాము అని మాయ మాటలు చెప్పడంతో వారివలలో పడిపోయాడు. రిజిస్ట్రేషన్ కోసం డబ్బు పంపించాలి చెప్పడం తో రూ.3వేల నుండి సుమారు రూ.47 వేలు డబ్బులు వేశారు.. మరింత డబ్బు వేయండి లోన్ ప్రాసెస్ చేస్తాము అని చెప్పడంతో అతను నమ్మలేక కలసపాడు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్ఐ సుభాన్ కడప సైబర్ క్రైమ్ కు వెళ్ళాలని వారికి తెలియజేశారు

## జూదరుల అరెస్ట్

చెన్నూరు మేజర్న్యూస్: చెన్నూరు మండలంలోని శేషయ్యగారి పల్లి సమీపంలో బుధవారం జూదం ఆడుతున్న ఐదు మందిని సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణా రెడ్డి తెలిపారు.జూదరుల వద్ద నుండి 52 పేకముక్కలతో పాటు 4650 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారి మీద కేసు నమోదు చేశామన్నారు.

## ప్రమాదంలో ఉన్న వారిని కాపాడండి వదిలేయొద్దు: ఎస్సై సుభాన్



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై సుభాన్ నేటి సూర్య దినపత్రిక విలేకరి తో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా స్వచ్ఛందంగా సహాయం అందించే వ్యక్తులను మంచి సమారిటన్ చట్టం రక్షిస్తుందని కలసపాడు ఎస్ఐ సుభాన్ పేర్కొన్నారు... ఎవరైనా ప్రమాదంలో ఉన్నప్పుడు వారిని కాపాడితే వారి ప్రాణాలను మొదట కాపాడాలని ఆయన అన్నారు. అలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రమాదంలో ఉన్న వారిని కాపాడితే అలాంటి సేవ చేసిన వారిని గుర్తించి క్యాష్ రివార్డులు కూడా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎవరైనా ఉంటే మాకెందుకులే అని వదిలేయొద్దు అని కలసపాడు ఎస్ఐ సుభాన్ తెలిపారు.

## క్రిష్టిపాటి గంగాధర్ రెడ్డికి - వైయస్ అవినాష్ రెడ్డి నివాళులు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన క్రిష్టిపాటి గంగాధర్ రెడ్డికి కడప ఎంపీ అవినాష్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంగాధర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. బాధిత కుటుంబాన్ని పార్టీ ఎల్లప్పుడూ ఆదుకుంటుందని, ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరణించిన నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగాధర్ రెడ్డికి నివాళులు అర్పించారు.

## సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్‌లో - వేదాస్ పబ్లిక్ స్కూల్ సత్తా

### రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులతో - వేదాస్ విద్యార్థుల ప్రతిభా అభినందనలతో - ప్రిన్సిపాల్ ధర్మ ధీరజ్




వల్లూరు మేజర్ న్యూస్ : సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15న నిర్వహించిన 33వ సి.వి. రామన్ ఒలింపియాడ్ – యంగ్ జీనియస్ అవార్డ్స్ 2025లో వేదాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు, ఈ విజయవంతమైన ఫలితాలను పాఠశాల యాజమాన్యం అధికారికంగా వెల్లడించింది, ఈ పోటీల్లో ఎ. లిఖితేశ్వర్ రెడ్డి 10వ తరగతి జిల్లా స్థాయి ప్రథమ ర్యాంక్, పీ.వి. శాంతి స్వరూప్ 10వ తరగతి జిల్లా స్థాయి ద్వితీయ ర్యాంక్, డి. జయవర్ధన్ 5వ తరగతి జిల్లా స్థాయి ద్వితీయ ర్యాంక్, ఎస్. షారుఖ్ 3వ తరగతి రాష్ట్ర స్థాయి తృతీయ ర్యాంక్, డి. వరుణ్ తేజ్ 2వ తరగతి జిల్లా స్థాయి ప్రథమ ర్యాంక్ సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు, ఈ ఒలింపియాడ్?లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవాన్ని ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ధర్మ ధీరజ్ మాట్లాడుతూ విద్యార్థుల కఠినమైన కృషి, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శనం మరియు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు, భవిష్యత్తులో కూడా వేదాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..

## పంట నమోదు తప్పనిసరి..! -ఏడిఏ కృష్ణమూర్తి




దువ్వూరు, మేజర్ న్యూస్ : రబీ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని మైదుకూరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏడిఏ కృష్ణ మూర్తి మాట్లాడుతూ పసుపు, మొక్కజొన్న, పంటలలో వచ్చే సమస్యలు ఆయా గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించారు.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు, అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గురించి కూడా వివరించారు. గ్రామంలోని రైతులు అందరూ రైతు సేవా కేంద్రం నందు పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ – రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది ప్రభుత్వం ద్వారా అందించే వ్యవసాయ అనుబంధ పథకాలకు తప్పనిసరి అని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం రబీ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేస్తారని తెలియజేశారు. మినుము, మొక్కజొన్న , సజ్జ, జొన్న సాగుచేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పంట చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, కనీసం మద్దతు ధర, ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు మొదలగు వాటికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏ డి ఏ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ, రాంచరణ్ , వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో వ్యక్తి మృతి

### -సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్నదండ్లూరు–మాలెపాడు గ్రామాల మధ్య బుధవారం జరిగిన ఆటో ప్రమాదంలో ఆటో తోలుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. కలమల్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రొద్దుటూరు బాలాజీ నగర్ కు చెందిన గాదె గూడూరు నరసింహులు(40) అనే వ్యక్తి రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన ఆటోలో బట్టలు ఉతికేందుకు వెళుతున్న సమయంలో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఆటో కిందపడిన నరసింహులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి చేరుకొని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## రూరల్ ఎస్.ఐగా శ్రీకాంత్



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ––1గా, ఎస్.ఐ కె. శ్రీకాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన బి. అరుణ్ రెడ్డి స్థానంలో ఆయన నియమితులయ్యారు. బద్వేలు గ్రామీణ పోలీస్ స్టేషన్ లో శ్రీకాంత్ ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. బద్వేలు లో సమర్థవంతమైన సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందిన ఎస్ఐ శ్రీకాంత్ ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేసి ఉత్తమ సేవలు అందిస్తానని తెలిపారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉపాధి : ఎంపీడీవో రామనాథరెడ్డి

రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు కెసి పుల్లయ్య ఫౌండేషన్ ద్వారాఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు అందులో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (జిడిఏ) విద్యా అర్హతలు పదవ తరగతి ఇంటర్ (ఉత్తీర్ణత లేదా ఫెయిల్) డిగ్రీ (ఉత్తీర్ణత లేదా ఫెయిల్)అయినవారుదరఖాస్తుచేసుకోవచ్చన్నారు.బ్యూటీషియన్ ఒకేల కోర్సు నందు శిక్షణ పొందవచ్చును అన్నారు ప్రొద్దుటూరులోని కొర్రపాడు రోడ్డురిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా కెసిపుల్లయ్య ఎస్టేట్ నందు హాజరై ఉపయోగపడే శిక్షణలో చేరవచ్చును అన్నారు. మరిన్ని వివరాలకు7075969196-994951663-7095544019 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు

## దేవుని కడప వార్షిక బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : తిరుమల తొలిగడప దేవుని కడప లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు 25 న రథ సప్తమి నాడు జరుగనున్న రథోత్సవానికి పెద్దఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ నచికేత విశ్వనాథ్ దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడి అధికారులతో సందర్శించి అక్కడ పరిసరాలను పరిశీలించారు . కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. రథోత్సవం జరిగే మార్గాన్ని పరిశీలించారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచాలని సూచించారు.సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కడప డిఎస్పి కి సూచించారు. జిల్లా ఎస్.పి వెంట పలువురు సి.ఐ లు, ఎస్.ఐ లు, దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లకు వెళ్లిన పంచాయతీ సిబ్బందిపై దాడికి యత్నం

కమలాపురం మేజర్ న్యూస్ : నగరపంచాయతీ పరిధిలో పన్ను వసూలు విధుల నిమిత్తం వెళ్లిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై మరియు సచివాలయ సిబ్బందిపై దాడికి యత్నించిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కమలాపురం నగరపంచాయతీ పరిధిలో వికలాంగుల కాలనీలో పన్ను వసూలు నిమిత్తం రెవెన్యూ ఇన్?స్పెక్టర్ మరియు సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఒక ఇంటి వద్దకు వెళ్లి ఇంటి పన్ను చెల్లించాలని అడిగారు అయితే ఆ ఇంటి కి సంబంధించిన వ్యక్తి ఇంటి పన్ను కట్టనని పంచాయతీ సిబ్బందితో తెలపడంతో మాట మాట పెరిగింది దీంతో ఆ వ్యక్తి పంచాయతీ సిబ్బంది పై గర్షణకు దిగుతూ, దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. సచివాలయం లో ఓ మహిళ సిబ్బంది పై కూడా ఇతను మొబైల్ లో దుర్భాసలడినట్టు తెలియజేసారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నుల విషయమై తెలియజేయడానికి వెళ్లిన అధికారులపై ఈ విధమైన దౌర్జన్య ప్రవర్తన ప్రదర్శించడం వల్ల విధుల్లో ఉన్న సిబ్బందికి భయాందోళనకు గురి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత రెవెన్యూ ఇన్?స్పెక్టర్ మరియు సచివాలయ సిబ్బంది కమలాపురం పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించడం, దాడికి యత్నించడం వంటి చర్యలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని, విధుల్లో అడ్డంకులు సృష్టించడం చట్టవిరుద్ధమని కమలాపురం నగరపంచాయతీ అధికారులు స్పష్టం చేశారు.

## ఎంఆర్ఐ స్కాన్ సిటీ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ఎంఆర్ఐ స్కాన్ సిటీ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటు లోకి తేవాలని ఎంపీజే పట్టణాధ్యక్షులు హుస్సేన్ భాష కోరారు. బుధవారం ఈ విషయమై వారు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్యం కోసం ఏర్పాటుచేసిన జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కాన్ ఎంఆర? స్కాన్ సేవలు అందుబాటులో లేని కారణంగా ప్రైవేటు స్కానింగ్ సెంటర్లో గానీ లేదంటే కడప కర్నూల్ తిరుపతి ప్రాంతాలకు ప్రిఫర్ చేస్తున్నారని వివరించారు కావున ఇకనైనా పేద ప్రజల తరఫున ఆలోచించి సిటి స్కాన్ ఎంఆర్ఐ స్కాన్ సేవలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ కార్యదర్శి రఫిక్ అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వందేమాతరం స్మారకోత్సవం



కలికిరి మేజర్ న్యూస్: సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం. రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్మారక ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బకించంద్ర చటర్జీ వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మన దేశవ్యాప్తంగా స్మారక కార్యక్రమాన్ని ప్రారంభించినారు. మనదేశ యువతలో దేశభక్తి మరియు ఐక్యత కోసం, మన జాతి గర్వపడేలా చేయాలని, శక్తి సామర్థ్యాలు పెంపొందేలా చేసుకోవాలన్నదే ఈ గేయ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో సిఐఏటి3 కలికిరి నుంచి జవాన్లు వచ్చి వందేమాతరం గీతం పాడారు. ఈ గీతం గొప్పతనాన్ని గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎన?స?స్ కోఆర్డినేటర్ జేఎన్టీయూఏ సి ఎస్ కే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కమాండెంట్ రాజేష్ ఏసి శివ స్వామి, కలికిరి మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశోక్ కుమార్, స్థానిక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రఫీ, కలికిరి ప్రజలు అందరూ ఉత్సాహంగా భారత్ మాతాకీ జై జవాన్ జై కిసాన్ వందేమాతరం అని నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.

## శివాలయంలో శివలీలలు హరికథ గానం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ : పట్టణ నడిబొడ్డులో ఉన్న అగస్త్యేశ్వర ఆలయంలో జరుగుతున్న హరికథ సప్తాహములో భాగంగా నాలుగవ రోజు ఆలయ ఈవో మరియు సహాయ కమిషనర్ జే వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ అన్నమాచార్య కళాపిటం నాయిని లక్ష్మీకుమారి భాగవతారని వారిచే యడవల్లి రమణయ్య భాగవతర్ వారి సహకారంతో శివ లీలలు హరికథ గానం నిర్వహించారు. అనంతరం లక్ష్మీ కుమారిని సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ లో బీటెక్ రవి**



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చి, వారికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ,వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలను బీటెక్ రవి కి విన్నవించుకున్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన బీటెక్ రవి అక్కడికక్కడే సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సామాన్యులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పులివెందుల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మేము కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన ఈ క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.వి రమణ, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు,దినేష్ మెడికల్స్ యజమాని మేడం దినేష్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్, ఆలూరు సందీప్, అంబకపల్లె బాబు, విజయ,పురుషోత్తం, రమణారెడ్డి, ఆలయ ధర్మకర్త సభ్యులు దశరథ రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని కలిసిన వైసిపి యువ నాయకులు గజ్జల నరసారెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల వైసిపి యువ నాయకులు, ఎన?ర? గజ్జల నరసారెడ్డి బుధవారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని, బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డిలను పోరుమామిళ్ల లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం తాజా రాజకీయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో అట్లూరు వైసిపి నాయకులు చౌటపల్లి రాజారెడ్డి, సింగన ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై కేసులు నమోదు




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అధిక చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు ప్రైవేటు బస్సులలో అధిక చార్జీల వసూలుపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ ప్రత్యేక డ్రైవ్?ను అధికారులు సమర్థవంతంగా చేపట్టి,అధిక టికెట్ చార్జీలు వసూలు చేసిన బస్సులపై 41 కేసులు నమోదు చేసి రూ.4,10,000 జరిమానా విధించినట్లుగా పేర్కొన్నారు. అనుమతి లేకుండా నడపడం,పన్నులు చెల్లించకపోవడం,డాజ్లింగ్ లైట్లు వాడటం తదితర ఉల్లంఘనలపై మరో 15 కేసులు నమోదు చేసి రూ.32,350 జరిమానా విధించారని,ప్రయాణికుల నుంచి అందిన అధిక చార్జీల ఫిర్యాదులను సీరియస్?గా తీసుకొని,బస్సు యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని,అసాధారణంగా టికెట్ చార్జీలు వసూలు చేసిన ట్రావెల్స్?పై తనిఖీల సమయంలో చలాన్లు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా బస్సుల్లో టికెట్ చార్జీలు ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు,ప్రయాణికుల భద్రతను కూడా రవాణా శాఖ అధికారులు బస్సుల యాజమాన్యం వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇకపై ఎవరైనా చట్ట విరుద్ధంగా అధిక టికెట్ చార్జీలు వసూలు చేస్తే,చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని రవాణా శాఖ అధికారి వెల్లడించారు.

## కట్టా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాగిమానిపల్లి.. రన్నర్ గా నిలిచిన పోలీస్ టీం



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ పక్కనున్న క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న కట్టా సీజన్ – 2 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పాత ములకలచెరువు పంచాయితీ రాజమానిపల్లికి చెందిన క్రికెట్ టీం విజేతగా నిలిచింది. డీఎస్పీ లెవెల్స్ పోలీస్ టీం రన్నర్ గా నిలిచింది. విన్నర్ గా గెలుపొందిన రాగిమానిపల్లి క్రికెట్ టీంకు రూ. 1,00016 లు, రన్నర్ గా నిలిచిన డీఎస్పీ లెవెల్స్ పోలీస్ టీంకు రూ. 50,116 ల చెక్కులను, కప్పులను కట్టా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, మాజీ టిఎన?స్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు కట్టా దొరస్వామి నాయుడు అందజేశారు. ఈనెల 4వ తేదీ ప్రారంభమైన కట్టా క్రికెట్ టోర్నమెంట్ ను మదనపల్లి డిఎస్పి మహేంద్ర ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 52 క్రికెట్ టీములు హాజరు అయ్యాయి. ఈ క్రికెట్ టోర్నమెంటుకు అనంతపురం, కదిరి, చిత్తూరు, పీలేరు, మదనపల్లి, పుంగనూరు తదితర ప్రాంతాల నుండి క్రికెట్ టీమ్లు పాల్గొన్నాయి. 17 రోజులపాటు జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ లో రాగి మానిపల్లి టీమ్, డి.ఎస్.పి లెవెల్స్ పోలీస్ టీంలు ఫైనల్ కు చేరుకోగా, బుధవారం జరిగిన ఫైనల్ లో పోలీస్ టీం పై రాగిమానిపల్లి క్రికెట్ టీం విజేతగా గెలుపొందింది. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కట్టా దొరస్వామి నాయుడు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా యువతను చైతన్యపరిచేందుకు టోర్నమెంట్ ను ములకలచెరువులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, గోల్డెన్ వాల్యూ కరస్పాండెంట్ రమణారెడ్డి, ములకలచెరువు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సిద్ధప్పలు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు సుదీర్ఘ ప్రాంతాల నుండి యువత పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే తరాలకు నేటి యువత స్ఫూర్తిగా మారాలని తెలిపారు. గెలుపొందిన క్రికెట్ టీం సభ్యులను అభినందించారు. 17 రోజులపాటు జరిగిన ఈ క్రికెట్ మ్యాచ్ లో క్రీడాకారులకు తాగునీటి వసతి, భోజన సౌకర్యం వంటివి ఏర్పాటు చేయడం, మైదానంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా టోర్నమెంట్ ఆర్గనైజర్లు విజయ్, వెంకీ, ఇమ్రాన్, సాదిక్, వంశీ,మనోజ్, మురళీలను అభినందించారు.